లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:300 మంగళవారం ,23-12-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు

# 'క్వాంటం టాక్'

### - వేలమంది టెక్ విద్యార్థులతో సీఎం చారిత్రాత్మక లెక్చర్
### - క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఏపీ ప్రభుత్వం క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహణ


**అమరావతి, డిసెంబర్ 22 (లక్ష్యం న్యూస్)**

అమరావతి క్వాంటం కంప్యూటర్ కేంద్రం ఏర్పాటుతో సాంకేతికంగా భారీ ముందడుగు వేస్తున్న ఏపీ ప్రభుత్వం ఆ రంగంలో నైపుణ్యాలు పెంచేందుకు కార్యక్రమాలను చేపట్టింది. క్వాంటం టాక్ పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు టెక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలు క్యూబిట్, వైసర్ సంస్థలతో సంయుక్తంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా సీఎం ముఖ్యమంత్రి విద్యార్థులతో మాట్లాడనున్నారు. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. దేశంలోనే అతిపెద్ద క్వాంటం విద్యా సదస్సులో డిజిటల్ మాధ్యమం ద్వారా రేపు ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్ మ్యాప్‌ను సీఎం వివరించనున్నారు. భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించనున్న లక్ష్యాల గురించి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం - క్యూబిట్- వైసర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి కేవలం 10 రోజుల వ్యవధిలోనే 50 వేలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదు అయ్యాయి. ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిలో 51 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్ గా తీర్చిదిద్దటంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తీర్చిదిద్దేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ క్వాంటం




ప్రోగ్రామ్ ను చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 3 వేల మందికి తదుపరి స్థాయి శిక్షణ కూడా ఇవ్వనున్నారు. అలాగే ఎంపిక చేసిన 100 మంది విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్, సహా కేంద్ర ప్రభుత్వ సంస్థలు సీఎస్ఐఆర్, సీడాక్, నేషనల్ క్వాంటం మిషన్‌లలో ఇంటర్న్‌షిప్ అవకాశాలను కూడా కల్పించనున్నారు. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా వచ్చే మూడేళ్లలో ఏపీ నుంచి లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేయటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. క్వాంటం ప్రోగ్రామ్ కు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, వైసా డైరెక్టర్ ప్రాచీ వఖారియా తదితరులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

## ఆదాయం కాదు.... ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలి



- **లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన**
- **ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్**
- **బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం**
- **ఎక్సైజ్ శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం**

## దుబాయ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

### -పాల్గొన్న టి.డి.జనార్ధన్, నిమ్మల రామానాయుడు



**దుబాయ్ నుంచి**

దుబాయ్ లో తెలుగుదేశం పార్టీ అభిమానులు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రత్యేక అతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదలశాఖా మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడుబీ తెలుగుదేశం పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ శ్రీ టి.డి. జనార్ధన్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తెలుగు కుటుంబాల వారు పాల్గొన్న ఈ వేడుకలో ముందుగా క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. ఆ తర్వాత వక్తలు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీ టి.డి. జనార్ధన్ మాట్లాడుతూ.. క్రిందటేడాది దుబాయ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు తాను హాజరయ్యానని ఈసారి కూడా ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. నిరంతరం ప్రజల మధ్య బిజీగా గడిపే మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు ఇక్కడ స్థిరపడిన తన పాలకొల్లు నియోజకవర్గ ప్రజలను కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజెప్పడానికి ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా వచ్చారని తెలిపారు. ప్రపంచంలో జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని, క్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ పండుగగా ప్రపంచవ్యాప్తంగా అందరూ ఘనంగా జరుపుకుంటారని పేర్కొంటూ.. ప్రపంచ మానవాళికి క్రీస్తు అందించిన గొప్ప వరాలు - ప్రేమ, కరుణ, క్షమ, శాంతి, సామరస్యం వంటి మహోన్నతమైన మానవీయ గుణాలని పేర్కొన్నారు. ప్రేమతో ఎవరినైనా జయించవచ్చుని ఏసుక్రీస్తు రుజువుచేశారని, శాంతితోనే అభివృద్ధి సాధ్యమని తెలియజెప్పారని.. వాటిని అనుసరిస్తున్న ప్రపంచ దేశాలు అభివృద్ధిలో వడివడిగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలను ప్రతిఒక్కరూ ఆచరిస్తే నిత్యజీవితంలో సమస్యలు లేకుండా జీవించడం సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన శ్యామ్ తదితరులను శ్రీ టి.డి.జనార్ధన్, శ్రీ నిమ్మల రామానాయుడులు అభినందించారు.

## బ్రాహ్మణుల సమస్యలపై నిరంతరం పోరాడి పరిష్కారం సాధించడమే బ్రాహ్మణ సాధికార సమితి లక్ష్యం



- **బ్రాహ్మణ కార్పొరేషన్, సాధికార సమితి ఏర్పాటు చేసి బ్రాహ్మణులకు గౌరవం కల్పించినది చంద్రబాబే**
- **పేద బ్రాహ్మణుల కోసం గరుడా పథకం పునఃప్రారంభం, ఉచిత సామూహిక ఉపనయనాలు త్వరలో నిర్వహించనున్నాం**
- **బుచ్చి రాంప్రసాద్**

అమరావతి (లక్ష్యం న్యూస్)

బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ తెలిపారు. సోమవారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని వర్గాల బ్రాహ్మణుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి వాటి సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత బ్రాహ్మణ సాధికార సమితిపై ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు ఏర్పాటు చేసి బ్రాహ్మణ జాతి అభ్యున్నతికి బాటలు వేసారని, అలాగే 2019%-%2024 మధ్య బ్రాహ్మణ సాధికార సమితి ఏర్పాటు చేయడం ద్వారా బ్రాహ్మణులకు ప్రత్యేక గౌరవం కల్పించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ గ్రామస్థాయి నుంచి బ్రాహ్మణ సాధికార సమితిని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం




- జనవరి 8 నుండి 10 వరకు విజయవాడ పున్నమి ఘాట్, భవానీ ఐల్యాండ్ లో నిర్వహణ.. ప్రవేశం ఉచితం :- మంత్రి కందుల దుర్గేష్
- సినిమా, సాహిత్యం, సంగీతం, నాటకరంగం, సాంస్కృతిక చర్చలను ఒకే బహిరంగ వేదికపైకి తేనున్న వేడుక
- తెలుగు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడంతో పాటు, సమకాలీన సృజనాత్మక పద్ధతులకు పెద్దపీట

## ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే విలువలను అందించిన ఏసు సందేశమే స్ఫూర్తి

- **క్రైస్తవుల భద్రతకు, గౌరవానికి భంగం కలుగనివ్వం**
- **24వ తేదీ సాయంత్రం లోపు పాస్టర్లకు రూ.51 కోట్ల గౌరవ వేతనం**
- **గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగింది**
- **విజయవాడలో ప్రభుత్వం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు**



**విజయవాడ, డిసెంబర్ 22: (లక్ష్యం న్యూస్)**

క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి

## నరేగా పథకంలో కేంద్రం వాటా తగ్గింపు సమంజసం కాదు

### - సీఎం చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ వినతిపత్రం



అమరావతి, డిసెంబర్ 22(లక్ష్యం న్యూస్) : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం సమంజసం కాదని, దీనిపై కేంద్రంతో మాట్లాడి మహాత్మాగాంధీ పేరును కొనసాగించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబును సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావుతో పాటు రామకృష్ణ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటి వరకు ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకానికి ఇచ్చే 90 శాతం నిధులను 60 శాతానికి కేంద్రం కుదించిందని, 40 శాతం నిధులను రాష్ట్రం భరించాలంటే ఏపీ సహా పలు రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని సీఎంతో అన్నారు. అదే విధంగా 100 నుంచి 125 రోజులకు పనిదినాలు పెంచుతామని కేంద్రం చెబుతున్నప్పటికీ ఇప్పటి వరకు కుటుంబానికి సగటున 50 పని దినాలు కూడా కల్పించలేదని తెలిపారు. ఇప్పటి వరకూ హక్కుగా ఉన్న ఈ చట్టంలో సవరణల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కష్టంగా మారుతుందని, వెంటనే సవరణలను వెనక్కి తీసుకునేలా కేంద్రంతో మాట్లాడాలని కోరారు.

## అమరావతిలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు

### - నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం
### - జోన్ 8 ఎల్పీఎస్ లే అవుట్‌లో రూ.1358 కోట్లతో మౌలిక సదుపాయాలు
### - 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు


**అమరావతి, డిసెంబర్ 22 (లక్ష్యం న్యూస్)**

రాజధాని అమరావతి ప్రాంతంలో ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు త్వరితగతిన భూమిని గుర్తించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివిధ అంశాలను అథారిటీ ఆమోదించింది. అలాగే రాజధాని నిర్మాణానికి సంబంధించిన విషయాలపై సీఆర్డీఏ, ఏడీసీ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'రాజధాని ప్రాంతంలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం అమరావతిలో ఇప్పటికే ఓ వేదికను నిర్మించి ఉంటే బాగుండేది. దీని కోసం అనువైన ప్రాంతాన్ని గుర్తించండి. ఏర్పాటు చేయబోయే కల్చరల్ సెంటర్‌కు ఏ పేరు పెడితే బాగుంటుందో ఆలోచించండి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించే ప్లాట్లకు లే అవుట్ల వద్ద పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలి. రాజధాని రైతుల సమస్యలపై జాప్యం లేకుండా పరిష్కరించాలి. రాజధాని పరిధిలో ఉన్న అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. అటవీ సంపద, నదీ పరివాహకం, కొండలు వంటివి అమరావతికి ప్రకృతి శోభను తీసుకొస్తాయి. వివిధ రకాల పూల మొక్కలను రాజధాని ప్రాంతంలో నాటి పర్యాటకులను... ప్రకృతి ప్రేమికులను ఆకర్షించాలి. అదే విధంగా పార్కులను ఏర్పాటు చేయాలి. అమరావతికి వచ్చే వారికి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో హోటళ్లు ఉండేలా చూడాలి. ఈ మేరకు వాటి నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా సీఆర్డీఏ, ఏడీసీ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**56వ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన అంశాలు**

- అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ 2 ఎకరాల పరిధిలో రూ.103.96 కోట్లతో రీసెర్చ్ సెంటర్ - అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలకు అదనపు సౌకర్యాల కల్పనకు రూ.109 కోట్ల కేటాయింపు.- శాఖమూరు గ్రామంలో 23 ఎకరాల్లో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భవనాల నిర్మాణం.- హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు తుళ్లూరులో 6 ఎకరాలు కేటాయింపు.- 8400 క్యూసెక్కుల కెపాసిటీతో రూ.444 కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు.- ఎల్పీఎస్ జోన్-8లో లే-అవుట్ల అభివృద్ధికి రూ.1358 కోట్లు కేటాయింపు.
- 202 ఎకరాల భూమి జరీబు లేదా మెట్ట ప్రాంతమా అని నిర్ధారణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు. వ్యవసాయం, ఉద్యానవనం, భూగర్భ జలాలు, రెవెన్యూ, సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కమిటీ ఏర్పాటు.

## తరుచూ తాగునీటి పరీక్షలు చేపట్టాలి




- **మూడు రీజియన్లల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లు**
- **ప్రజల కోణంలో ఆలోచించే ప్రభుత్వ సేవలందించాలి**
- **ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**అమరావతి, డిసెంబర్ 22 (లక్ష్యం న్యూస్)**

ప్రజల కోణంలో ఆలోచించేలా అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో అందుతున్న సేవలు ఏ విధంగా అందుతున్నాయనే అంశంపై ఆరా తీశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ప్రజలకు సంతృప్తికరంగా సేవలందించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, కార్యక్రమాలను ప్రజలు ఎలా చూస్తున్నారనే కోణంలో విశ్లేషించాలి... దానికి అనుగుణంగా సేవలందించడంలో మార్పులు చేర్పులు చేసుకోవాలి. గంజాయి కట్టడిపై పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలి... రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు మరింతగా అమలు చేయాలి. గంజాయి కట్టడిపై మూడు రీజియన్లల్లో చేపట్టే అవగాహన కార్యక్రమాల్లో నేనూ పాల్గొంటాను. గంజాయి నివారణకు, డ్రగ్స్ కట్టడికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు చాలా వరకు మంచి ఫలితాలు వస్తున్నాయి. అయినా అందర్నీ భాగస్వాములను చేసేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించేలా కార్యక్రమాలు రూపొందించాలి. గంజాయి, డ్రగ్స్ కు సంబంధించి మూడు ప్రాంతాల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేద్దాం. అమరావతి, తిరుపతి, విశాఖల్లో డీ-ఎడిక్షన్ సెంటర్లు పెట్టండి. ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాల్లో ప్రజా భాగస్వామ్యం ఉండేట్టుగా చూడాలి. వీధి దీపాలు, తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకూడదు.

# ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే విలువలను అందించిన ఏసు సందేశమే స్ఫూర్తి






(మొదటిపేజీ తరువాయి )

చంద్రబాబు అన్నారు. క్రైస్తవులకు సంక్షేమం, ఆర్థిక చేయూత అందించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. క్రిస్మస్ కేట్ కట్ చేసి మత పెద్దలకు తినిపించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఏసు ప్రభువు ఈ లోకంలో జన్మించిన రోజును మనం క్రిస్మస్ గా జరుపుకుంటాం. ప్రపంచంలో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్. మేరీ మాత కడుపున ఏసు ప్రభువు జన్మించిన పవిత్రమైన రోజు మన అందరికీ పండుగైంది. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువలను అందించిన ఏసు సందేశం ఎప్పటికీ మార్గదర్శకం. క్రీస్తు బోధనల్ని ఆయన చూపిన బాటను అంతా అనుసరించాలి. పశువుల పాకలో పుట్టి...గొర్రెల కాపరిగా పెరిగిన ప్రజా రక్షకుడు ఏసు. నమ్మిన సిద్ధాంతం కోసం బలి దానానికి సైతం వెనుకాడని క్రీస్తు గొప్పదనం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలి. ప్రభువు త్యాగ్యాన్ని స్మరించుకోవాలి. శాంతి మార్గాన్ని అనుసరించాలి. ప్రేమ తత్వాన్ని పెంచాలి. ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండి పాపులను సైతం క్షమించాలని బైబిల్ చెబుతోందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం**

గత ఐదేళ్లలో అసమర్థ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. నేను ఎంత లోతుకు పోతే అన్ని ఎక్కువ సమస్యలు కనపడుతున్నాయి. ఇలాంటి విధ్వంసం నా జీవితంలో చూడలేదు. మనో సంకల్పంతో లక్ష్యాన్ని సాధిస్తున్నాము. 18 నెలల్లో రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితికి తీసుకొచ్చాము. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశాం. క్రైస్తవుల్లో పేద కుటుంబాలు ఉన్నాయి. వారందరికీ ఆర్థిక భరోసా కల్పించాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం, ఉచిత బస్సు పథకం, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం,పాస్టర్లకు గౌరవ వేతనాలు ఇలా అన్ని విధాలా క్రిస్టియన్ మైనారిటీలను ఆదుకుంటున్నాం. ప్రత్యేకంగా క్రైస్తవ సమాజం కోసం రూ. 22 కోట్లు ఖర్చు చేసి,44,812 మంది క్రైస్తవ సోదర సోదరీమణులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాం. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. మే 2024 నుంచి నవంబర్ 2024 వరకు...మొత్తం రూ.30 కోట్లు విడుదల చేశాం. డిసెంబర్ 2024 నుంచి నవంబర్ 2025 వరకు రూ.51 కోట్ల సాయాన్ని ఈ నెల 24వ తేదీ లోగా వారి ఖాతాల్లో వేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**క్రైస్తవులకు ఆర్థిక చేయూత**

క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉపాధి, ఆర్థిక సాధికారత విషయంలో అండగా ఉంటాం. భద్రతకు, గౌరవానికి భంగం కలగనివ్వం . వారి కోసం ఉపాధి పథకాలను పునః ప్రారంభించాం. 2025%-%26లో రూ.20 కోట్లు కేటాయించి,2,000 మంది లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. సీఈడీఎం ఆధునీకరణకు రూ.5 కోట్లు కేటాయించాం, రూ.6 కోట్ల పెండింగ్ బకాయిలను కూడా క్లియర్ చేస్తున్నాం. గ్రూప్-1, గ్రూప్-2, డీఎస్సీ, టెట్, నీట్, యూపీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. మెగా డీఎస్సీ నిర్వహించాం. కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ లో 26 కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 6,000 మందికి శిక్షణ ఇస్తే 500 మందికి పైగా ఎంపికయ్యారు. భవిష్యత్ లో మరింత మంది శిక్షణ అందిస్తాం. అలాగే 2014 నుంచి 2018 మధ్య 977 చర్చిలకు రూ.70 కోట్లు మంజూరు చేశాం. వీటిలో 377 చర్చ్ ల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. మన హయాంలో గుంటూరులో క్రిస్టియన్ భవన నిర్మాణం కోసం రూ.10 కోట్లు ఖర్చు చేశాం. మరిన్ని నిధులు విడుదల చేసి ఈ ఏడాది క్రిస్టియన్ భవనాన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. జెరూసలేం యాత్రకు వెళ్లే క్రైస్తవ సోదర సోదరీమణులకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. వార్షిక ఆదాయంరూ. 3 లక్షల లోపు ఉన్న వారికి రూ. 60,000,రూ. 3 లక్షలకు పైగా ఉన్న వారికి రూ. 30,000 ఇస్తున్నాం. దీని కోసం ఈ ఏడాది రూ.1.50 కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు.

**సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి క్రైస్తవ మిషనరీలు**


సమాజ సేవలో క్రైస్తవ సంస్థలు ముందున్నాయి. క్రిస్టియన్ పాఠశాలలు, కాలేజ్ లు, ఆసుపత్రులు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు వెలకట్ట లేనివి. లక్షల మంది జీవితాల్లో మార్పు తెస్తున్నాయి. మిషనరీ పాఠశాలల్లో చదివి ఎంతోమంది ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లారు. క్రమశిక్షణ, సేవ, నాలెడ్జ్ కు మిషనరీ విద్యా సంస్థలు కేంద్రంగా ఉన్నాయి. గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ, ఆంధ్ర లయోలా కాలేజీ వంటి క్రిస్టియన్ విద్యా సంస్థలు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నతికి సేవ చేశాయి. ఎన్టీఆర్ కూడా మిషనరీ కాలేజ్ లోనే చదువుకున్నారు. పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# బ్రాహ్మణుల సమస్యలపై నిరంతరం పోరాడి పరిష్కారం సాధించడమే బ్రాహ్మణ సాధికార సమితి లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి )

ఈ సందర్భంగా త్వరలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేద బ్రాహ్మణులకు గరుడా పథకం పునఃప్రారంభం చేయనున్నట్లు, అలాగే రాబోయే ఉత్తరాయణంలో ఉచిత సామూహిక ఉపనయన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి రోజున వచ్చే ఆదిశంకరుల జయంతి (శంకర జయంతి) మరియు రామానుజ జయంతిని ప్రభుత్వ పండుగలుగా నిర్వహించేలా ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ పి.వి. ఫణికుమార్, శ్రీశైలం దేవస్థానం కమిటీ సభ్యులు శ్రీ ఏ.వి. రమణ, శ్రీ టి.వి. శ్రీరామమూర్తి, శ్రీ ఈమని సూర్యనారాయణ, శ్రీ గూడూరి శేఖర్, శ్రీ ఎం.వి. సత్యనారాయణ, శ్రీ చిత్రపు హనుమంతరావు, శ్రీ గార్లపాటి విజయకుమార్, శ్రీశ్రీ శర్మ, శ్రీ భమిడిపాటి బాబు, శ్రీ హెూత రవి, శ్రీ మల్లికార్జున, శ్రీ టి.వి. రవిచంద్ర శర్మ, శ్రీ సిహెచ్ జనార్ధన్, శ్రీ దుర్వాసుల రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# తరుచూ తాగునీటి పరీక్షలు చేపట్టాలి




(మొదటిపేజీ తరువాయి )

సరఫరా చేసే తాగునీటికి సంబంధించిన పరీక్షలు చేపట్టాలి... వాటిని ప్రజలకూ వివరించాలి. ఎక్కడైనా తాగునీటిలో కలుషితం జరిగిందని వెల్లడైతే... అలెర్ట్ కావాలి. హాస్టళ్లల్లో తాగునీటి, పారిశుద్ధ్యం వంటి విషయాల్లో ఏ మాత్రం అలక్ష్యం చేయెుద్దు. ఆర్వో ప్లాంట్లు లేని హాస్టళ్లల్లో త్వరితగతిన ప్లాంట్లను ఏర్పాటు చేయండి. క్షేత్ర స్థాయి సిబ్బంది తప్పనిసరిగా కార్యాలయాలకు రావాల్సిందే. ఫైళ్ల మానిటరింగ్, అటెండెన్స్ వంటి అంశాలను ఆర్టీజీ సెంటర్ ఎప్పటికప్పుడు నివేదించాలి."అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆదాయం కాదు... ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలి

(మొదటిపేజీ తరువాయి )

అమరావతి, డిసెంబర్ 22 :

రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు.

**పెరిగిన మద్యం విక్రయాలు**

అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు...రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారులు చెప్పారు. అంతర్జాతీయ బ్రాండ్‌లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు వెల్లడించారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని... తెలంగాణలో తలసరి 4.74 లీటర్లు మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందన్నారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు**

మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40%-%47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో... బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు. లిన్‌తో ప్రస్తుతం అనుసరిస్తున్న హీల్ (%ఎశీశ్రీశీస్త్రతీఖఎ జుఞఎఅంవ ుూఎస్త్రవంఅజవ ఝఎవశ్రీం%) లోపాలను సరిచేయెుచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే, జియో-ట్యాగింగ్ ద్వారా మద్యం సరఫరాలో పూర్తి పారదర్శకత వస్తుందని... ట్రాకింగ్, షాపుల రేషనలైజేషన్‌పైనా దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

**బెల్టుషాపులపై కఠిన చర్యలు**

అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా... మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

# తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా

## ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం

**- ప్రజా రాజధాని అమరావతిని సాహితీ, కళా రాజధానిగా మార్చేందుకు తొలిమెట్టుగా ఈ ఫెస్టివల్ ఉండనుందని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

అమరావతి (లక్ష్యం న్యూస్)

తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా కూటమి ప్రభుత్వం విజయవాడ వేదికగా జనవరి 8 నుండి 10 వరకు ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం పేరిట వినూత్న సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు..సోమవారం వెలగపూడి సచివాలయం 4వ బ్లాక్ లోని పబ్లిసిటీ సెల్ విభాగంలో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, టీమ్‌వర్క్ ఆర్ట్స్ కంపెనీ ప్రొడ్యూసర్ శ్యామ్ తో కలిసి ఆవకాయ్ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవంపై పలు అంశాలను వివరించారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో 2026 జనవరి 8 నుండి 10 వరకు మూడు రోజుల పాటు విజయవాడలోని కృష్ణా నది ఒడ్డున ఉన్న పున్నమి ఘాట్ , భవాని ఐలాండ్ లలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. రాష్ట్రంలోని సుసంపన్నమైన కథా సంప్రదాయాలు, సినిమా, సాహిత్యం, ప్రదర్శన కళలను ఘనంగా చాటాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దార్శనికతలో భాగంగా ఈ ఉత్సవం రూపుదిద్దుకుందన్నారు. కేవలం ఇండోర్ హాల్స్‌కే పరిమితం కాకుండా, బహిరంగ ప్రదేశాల్లో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం దీని ప్రత్యేకతగా మంత్రి పేర్కొన్నారు. తెలుగు కథలు, సినిమాలకు జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని, అమరావతి-విజయవాడ ప్రాంతాన్ని ఒక సమకాలీన సాంస్కృతిక రాజధానిగా మార్చడమే ఈ పండుగ లక్ష్యమని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ ఉత్సవం ఆంధ్రప్రదేశ్ వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా, స్థానిక కళాకారులకు,కళాభిమానులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు.సినిమా, సాహిత్యం, సంగీతం, నాటకరంగం, సాంస్కృతిక చర్చలను ఒకే బహిరంగ వేదికపైకి తెచ్చి ఆంధ్రప్రదేశ్‌ను సాంస్కృతిక మార్పిడికి, కళాత్మక భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా అమరావతి ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రవేశం ఉచితం అన్నారు.

**పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఆవకాయ్ మంచి వేదిక:మంత్రి కందుల దుర్గేష్**

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగం, ప్రజా సంబంధాలను మెరుగుపరచడంలో సంస్కృతిని ఒక బలమైన పిల్లర్‌గా మార్చాలనే ప్రభుత్వ దార్శనికతకు 'ఆవకాయ' ప్రతిరూపమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సినిమా, సాహిత్యం, సంగీతం మరియు కళా ప్రదర్శనలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా, మన కళా సంప్రదాయాల లోతును చాటిచెబుతూనే సమకాలీన సృజనాత్మకతను తాము గౌరవిస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ ఒక గొప్ప సాంస్కృతిక గమ్యస్థానంగా ఎదగడానికి, అలాగే రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఈ ఉత్సవం ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధునాతన, ప్రాచీన కళలను ప్రపంచానికి తెలియచెప్తామన్నారు . అమరావతిని సాహితీ, కళా రాజధానిగా తయారు చేసే క్రమంలో ఈ కార్యక్రమం తొలిమెట్టుగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి పాత్రికేయులను ఆహ్వానించారు. పాత్రికేయులు తమ పాత్రికేయ వృత్తి పరిణామ క్రమాన్ని కార్యక్రమంలో తెలియజేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో కళలను నిర్లక్ష్యం చేశారని, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కళా, సాంస్కృతిక రంగాలకు పునరుజ్జీవం కల్పించిందని అన్నారు. నేటి తరానికి కళలపై మక్కువ కల్పించాలని, భవిష్యత్ తరాలకు సాహితీ ప్రక్రియలను తెలపాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.

**దీర్ఘకాలిక పర్యాటక లక్ష్యాలకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయి:పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్**

బహుళ కళారూపాలను బహిరంగ ప్రదేశాలతో మరియు ప్రజా భాగస్వామ్యంతో అనుసంధానించే సమగ్ర సాంస్కృతిక చొరవగా 'ఆవకాయ'ను తీర్చిదిద్దామని పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. నదీ తీర ప్రాంతాల్లో విస్తరించి ఉన్న ఈ కార్యక్రమం చర్చలు, ప్రదర్శనలు మరియు అభ్యాసాలను అందరికీ అందుబాటులో ఉండేలా చేస్తుందన్నారు. సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు, సమకాలీన సృజనాత్మకతను పెంపొందించడానికి మరియు దీర్ఘకాలిక పర్యాటక లక్ష్యాలకు అనుగుణంగా స్థిరమైన సాంస్కృతిక వ్యవస్థను నిర్మించడానికి ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు.జనవరి లో గండి కోట, అరకు, విశాఖ, ఫ్లెమింగో ఉత్సవ్ లను నిర్వహిస్తామ్మన్నారు.

**పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు ఆవకాయ్ దోహదం:ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట**

సినిమా, సాహిత్యం మరియు ప్రదర్శన కళలతో కూడిన బహుముఖ కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్ యొక్క సాంస్కృతిక మరియు సృజనాత్మక బలాన్ని ప్రదర్శించడానికి 'ఆవకాయ' రూపొందించబడిందని ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట అన్నారు. నదీతీర నేపథ్యంలో రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతూ, వైవిధ్యభరితమైన ప్రేక్షకులను ఈ ఉత్సవం భాగస్వాములను చేస్తుందన్నారు. స్థానిక సంప్రదాయాల్లో వేళ్ళూనుకున్న ఈ సాంస్కృతిక అనుభవాలు పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా, నేటి తరం ప్రేక్షకులకు కూడా ఎంతో ఆసక్తిని కలిగిస్తాయన్నారు.ఏపీ సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబించే వాతావరణంలో సినిమా, సాహిత్యం, కళలను జరుపుకోవడం ఆవకాయ్ ప్రత్యేకత: సంజయ్ కె. రాయ్, మేనేజింగ్ డైరెక్టర్, టీమ్‌వర్క్ ఆర్ట్స్

ఆవకాయ ఉత్సవం ఈ ప్రాంతపు ఆలోచనలు, కథలు మరియు ప్రదర్శనలను ఒకచోట చేర్చే ఒక బహిరంగ సాంస్కృతిక వేదిక అని టీమ్‌వర్క్ ఆర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ కె. రాయ్ పేర్కొన్నారు. ఇది కళాకారులు, ప్రేక్షకుల మధ్య అర్థవంతమైన సంభాషణలకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబించే వాతావరణంలో సినిమా, సాహిత్యం మరియు కళలను జరుపుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అన్నారు. ఆవకాయ ఉత్సవాన్ని సాకారం చేయడంలో ఏపీ ప్రభుత్వం మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆవకాయ ఉత్సవాన్ని సాకారం చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన మద్దతు, వారి దార్శనికతకు తాము కృతజ్ఞులమని టీమ్‌వర్క్ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక సంస్థ మరియు వివిధ ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేయడం వల్ల ఒక ఆలోచనాత్మకమైన సాంస్కృతిక వేదికను సృష్టించడం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ ఉత్సవం మన కథా సంప్రదాయాలను మరియు సమకాలీన సృజనాత్మక పద్ధతులను గౌరవిస్తూ సినిమా, సాహిత్యం మరియు కళలను ఒక్కటి చేస్తుందని భావిస్తున్నామన్నారు.మూడు రోజుల పాటు సాగే ఈ వేడుకలో భాగంగా తెలుగు సినిమా మూలాలు, సాహిత్య నేపథ్యం, నేటి మార్పులపై చర్చలు, ప్రదర్శనలు జరుగుతాయన్నారు. కవిత్వం, ముషాయిరా (తెలుగు మరియు ఉర్దూ), నృత్యం, సంగీతం మరియు థియేటర్ లపై , తోలుబొమ్మలాట, నృత్యం, సంగీతం మరియు నాటకరంగంపై శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయన్నారు. హెరిటేజ్ వాక్ (వారసత్వ యాత్రలు), ఘాట్ ఫెర్రీ ప్రయాణాలు మరియు రుచికరమైన స్థానిక వంటకాలతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు తెలిపారు.

**తెలుగు సినీ పరిశ్రమ సమస్యలపై త్వరలో ఏపీ ప్రభుత్వం కీలక సమావేశం:మంత్రి కందుల దుర్గేష్**


ఈ వారంలో మొదట సినిమాటోగ్రఫీ, హెూంశాఖ నేతృత్వంలో ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించనున్నామన్నారు. ఉన్నతాధికారుల సమావేశం తర్వాత సినీ ప్రముఖులతో సమావేశం అవుతామన్నారు. త్వరలోనే తేదీలను ప్రకటిస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

# పరకామణి దొంగతనాన్ని సమర్థించిన జగన్ క్షమాపణ చెప్పాలి

## - రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, బుచ్చి రాంప్రసాద్

ఎన్టీఆర్ భవన్, మంగళగిరి (లక్ష్యం న్యూస్)

పరకామణి దొంగతనాన్ని సమర్థించిన జగన్ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, బుచ్చి రాంప్రసాద్ గారు ఆగ్రహం వ్యక్తం చేసారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పరకామణి అంటే వెంకటేశ్వరస్వామికి భక్తులు ఇచ్చే కానుకలు. భక్తి శ్రద్ధలతో, కష్టపడి సంపాదించిన డబ్బు, బంగారం, నిలువు దోపిడీ, తలనీలాలు వంటివి దేవుడికి సమర్పించుకుంటారు. కొందరు మొక్కు కోరికలు తీరితే తలనీలాలు ఇస్తామని ప్రతిజ్ఞ చేసి, పసుపు గుడ్డలో డబ్బులు దాచుకుని వచ్చి హుండీలో వేస్తారు. ఇవన్నీ భక్తి విశ్వాసాలకు చెందినవే. బ్రిటిష్ వారు కూడా శ్రీ వెంకటేశ్వరస్వామిపై భక్తి, గౌరవంతో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అభివృద్ధి చేశారు. 1939లో టీటీడీ పేరుతో పాలక మండలి ఏర్పడింది. ఇప్పటికీ దాదాపు 90 ఏళ్లు అయింది. కలియుగంలో ప్రజల కష్టాలను, నష్టాలను అక్రమవాదుల నుంచి కాపాడటానికి శ్రీ వెంకటేశ్వరస్వామివారు దేవదేవుడి రూపంలో అవతరించారు. అలాంటి స్వామివారికి సంబంధించిన కానుకలనే దోచేశారు. ఇంతకు ముందు ఎన్నడూ జరగని విధంగా అక్రమాలు జరిగాయి.పరకామణిలో జరిగిన అక్రమాలు, దేవదేవుడిపై జరిగిన కుట్రలు నన్ను తీవ్రంగా కలిచివేశాయి. వైసీపీ హయాంలో రూ.2 కోట్ల విలువైన తలనీలాలు మయన్మార్, థాయ్‌లాండ్ మీదుగా చైనాకు అక్రమంగా తరలించబడుతుండగా అస్సాం రైఫిల్స్ పట్టుకున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నా, లేకపోయినా హిందూ మతంపై దాడి చేయడమే వారి ఏకైక ఎజెండా. పరకామణి కేసులో రవికుమార్ డబ్బు దోచేశాడు.. వైసీపీ సెటిల్‌మెంట్ చేశారు. 40 వేల కోట్లు దోచేసిన వ్యక్తి, 25 ఏళ్లు మందుబాబుల డబ్బును తాకట్టు పెట్టిన వ్యక్తి. అవినీతికి ఆది పురుషుడు జగన్మోహన్ రెడ్డి. అవినీతి గురించి పుస్తకం రాయాలంటే ఆయనతో మొదలు పెట్టాలి. రాజకీయ అవినీతిపై %ూష్త్రణ% చేయాలంటే జగన్‌మోహన్ రెడ్డి మొదటి ర్యాంక్‌లో ఉంటాడు.తండ్రి అధికారంలో ఉన్నప్పుడు అవినీతి చేశాడు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను జైలుకు పంపాడు. ఇప్పటికీ 12-13 ఏళ్లు కేసులు ఉన్నా బెయిల్ మీద రాజకీయాలు చేస్తున్నాడు. అలాంటి వ్యక్తికి పరకామణి కేసు చిన్న తప్పుగా కనిపిస్తుంది. మత విశ్వాసాలు ఉన్నవాడు ఎవరైనా పరకామణి దొంగతనాన్ని చిన్న తప్పుగా భావిస్తాడా? దేవుడి డబ్బు దోచి లోక్ అదాలత్‌లో సెటిల్‌మెంట్ చేసుకోవడం అనేది కొత్త పంచాయితీ. దొంగతనాన్ని లీగలైజ్ చేసి, కొంత డబ్బు తిరిగి తీసుకుని మిగతా దోచేస్తాం అన్న సిద్ధాంతం ఇది. అవినీతి డబ్బును లీగలైజ్ చేయడం జగన్మోహన్ రెడ్డికి అలవాటు. 2004-14 మధ్య తండ్రి అధికారంలో ఉన్నప్పుడు, 2019-24లో వేల కోట్లు దోచేసి దోపిడీని లీగలైజ్ చేశాడు. అందుకే పరకామణి దొంగతనం జగన్మోహన రెడ్డికి చిన్న దొంగతనంగా కనిపిస్తుంది. రూ.11 దొంగిలించినా, రూ.11 కోట్లు దొంగిలించినా చట్టం ప్రకారం నేరమే. నేరస్తుని సమర్థించడం కూడా పెద్ద నేరమే. పరకామణి కేసులో ఆస్తుల రిజిస్ట్రేషన్ డబ్బు ఎవరు కట్టారు? ఢిల్లీలో ఉన్న ధర్మారెడ్డి సంతకాలు పెట్టారు. ఏమైనా తెలుసా అంటే "తెలియదు" అంటాడు. ఆ రోజు ఏం చేస్తున్నాడు? గాడిద పళ్లు దోముతున్నాడా? బాబాయి గొడ్డలిపోటు రహస్యాలు తెలిసినవారి కథ ఎలా ముగిసిందో పరకామణి కేసులో కూడా అదే జరుగుతోంది. గతంలో పరిటాల రవి హత్య కేసులోనూ, వివేకా హత్య కేసులోనూ ఇదే విధానాన్ని అనుసరించారు... లక్ష్యం ఒక్కటే.. 100% నేరాన్ని 0% సాక్ష్యం లేకుండా చేయడం వైసీపీ డిఎన్‌ఏలోనే వుంది. ఘటన జరిగిన కొన్ని గంటలకే పోలీసుల విచారణ పూర్తి కాకుండా భూమన్ కరుణాకర్ రెడ్డి ఆత్మహత్య అని ప్రెస్ మీట్ పెట్టాడు.



ఆధారాలు ఏమిటి? కుటుంబ సభ్యులు హత్య అని అంటున్న వైసీపీ అధికారిక ట్విట్టర్ అకౌంట్‌లో ఆత్మహత్య అని పోస్ట్ చేశారు. కరుణాకర్ రెడ్డి క్రైస్తవుడు, వెంటకటేశ్వర స్వామి విగ్రహాన్ని నల్ల రాయితో పోల్చాడు, కానీ టీటీడీ చైర్మన్ పదవి కోసం హిందూ ముసుగు వేసుకున్నాడు. కలియుగ బ్రహ్మాండనాయకుడి దర్శనం తర్వాత భక్తితో తీసుకునే పవిత్ర తిరుమల లడ్డూను కల్తీ చేశారు. ఇది భక్తి విశ్వాసాలపై దాడి. చంద్రబాబు నాయుడు గారు టీటీడీ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్నారని అనడానికి కరుణాకర్ రెడ్డికి అర్హత లేదు.. వైసీపీ ప్రభుత్వం 24-11-2021న అలిపిరి నుంచి చెర్లోపల్లి మధ్య పశ్చిమాన ఒబెరాయ్ హెూటల్‌కు 25 ఎకరాలు కేటాయించే జీవో 24 విడుదల చేసింది. ఇది వాస్తవం కాదా? చంద్రబాబు ఆస్తులు దోచలేదు. బాధ్యతగా పరిరక్షించారు. దేవుడిని దోచిన దొంగను దోచుకున్న గజదొంగలు వైసీపీ ముఠా. మత విశ్వాసాలపై ఆడుకునే వ్యక్తి ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఒక్కడే. ఏ మతాన్నైనా తన అవసరానికి వాడుకుంటాడు. దొంగతనాలు చేస్తారు, దోపిడీ చేస్తారు, హత్యలు చేస్తారు, టీవీ ఫుటేజ్ మాయం చేస్తారు, విజిలెన్స్ రిపోర్టులు మాయం చేస్తారు. దేవుడినే దోచేస్తే కలియుగ స్వామి ఊరుకుంటాడా%ొ% త్వరలోనే పరకామణి కేసులో భుజాలు తడుముకుంటున్న గజదొంగల చరిత్ర వెలుగులోకి వస్తుంది%ొ% కానీ దేవుడినే దోచేసిన వైసీపీ దొంగలను ప్రజలు క్షమించరని అన్నారు

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

మంగళవారం ,23-12-2025

## అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు తమవంతు ఆర్థిక సాయం



**కొల్లిపర డిసెంబర్ 22 (లక్ష్యం న్యూస్)**

కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకులు గోదా సుందర్ రావు అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి గోదా సుందర్ రావు కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున నక్క సంసోను, ఎక్స్ ఎంపీటీసీ, గోళ్ళ ప్రసాద్, కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్ తదితరులు కలిసి గోదా సుందర్ రావు కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసారు.

## ఐక్యంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య

**తెనాలి డిసెంబర్ 22 (లక్ష్యం న్యూస్)**

ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం దొరుకుతాయని సంఘ కార్యక్రమాల స్ఫూర్తిదాయకంగా ఉంటాయని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. తెనాలిలో ఆదివారం ఎన్జీవో కళ్యాణ మండపం నందు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు జివిఎస్ రామకృష్ణ గారి పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో వివిధ నామినేటెడ్ పోస్టుల్లో నియమితులైన పద్మశాలి ప్రతినిధులు ఉద్యోగ విరమణ చేసిన వారు నూతనంగా ఉద్యోగం సాధించిన యువకులు వివిధ రకాల పురస్కారాలు అందుకున్న మొత్తం 80 మందిని ఘనంగా సత్కరించడం జరిగినది. అనంతరం సంఘ నూతన సంవత్సర కాలమానిని, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ




కార్యక్రమంలో సంఘ సభ్యులు తిరువీధుల నాగేశ్వరరావు,గొట్టుముక్కల సుబ్బారావు ,అందె బాలచంద్రమౌళి,బిట్రా సుబ్బారావు,చిట్యాల జ్యోతి, కందుల శ్రీనివాసరావు, మాచర్ల శ్రీనివాసమూర్తి, 26 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు 400 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు ప్రతి సంవత్సరం పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**రాయచోటి బ్యూరో డిసెంబర్,22 (లక్ష్యం న్యూస్):**

అన్నమయ్య జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్వయంగా పాల్గొని బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు.సివిల్ కుటుంబ మరియు ఆస్తి వివాదాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం చేయాలని ఆదేశించారు.పెద్దమండెం మండలానికి చెందిన ఓ దివ్యాంగుడు కార్యాలయానికి రాగా, ఎస్పీ స్వయంగా ఆయన వద్దకే వెళ్లి ఫిర్యాదును స్వీకరించి, సమస్య పరిష్కారానికి స్థానిక ఎస్ఐను ఆదేశించి తన ఉదారతను చాటుకున్నారు. వృద్ధులు, మహిళలు మరియు వికలాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సమగ్ర విచారణ జరపాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు.జిల్లా కార్యాలయానికి రాలేని వారు తమ సమీప పోలీస్ స్టేషన్లలో, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఇచ్చే ఫిర్యాదులను కూడా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' అర్జీలుగానే పరిగణించి పరిష్కరిస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు.

## విజయవంతంగా గణిత దినోత్సవం





అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

**బద్వేలు డిసెంబర్,22 (లక్ష్యం న్యూస్):**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేల్ నందు భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాల గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని, పెంపొందించేందుకు, రంగవల్లులు, టిఎల్ఎం మేళా క్విజ్, డ్రాయింగ్ వంటి వివిధ పోటీ కార్యక్రమాలను నిర్వహించారు.విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ఇన్చార్జి, ప్రధానోపాధ్యాయులు ఏ.రామయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణిత దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో తార్కిక ఆలోచనాశక్తి, సృజనాత్మకత మరియు గణితంపై ప్రేమను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా గణిత, ఉపాధ్యాయులందరూ, గణిత ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినివిద్యార్థులకు ఇన్చార్జి,ప్రధానోపాధ్యాయులు ఏ.రామయ్య, ఇంటర్మీడియట్ ఇన్చార్జ్ ఈ.జకరయ్య, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి. భారతిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయబడినవి.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు డి.సి. సుబ్బారావు జి.ప్రకాష్ రావు,కే.వెంకటేశ్వర్లు ఎం.పాండురంగయ్య, ఎన్.వి.శేషారెడ్డి ఎం.రెడ్డిలలిత ఎం. రామసుబ్బయ్య పి. ఆర్థర్, జె.విజయ భారతి ఎస్.థామస్ ఫ్రాన్సిస్ బాబు,బి.వెంకటసుబ్బయ్య వై.ఓబయ్య ఇతర ఉపాధ్యాయనీఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యుటిఎఫ్ జిల్లా కమిటీలో బద్వేలు కు సముచిత స్థానం

**బద్వేలు డిసెంబర్,22 (లక్ష్యం న్యూస్):**

జిల్లా కార్యదర్శిగా కె.సుధాకర్ ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ గా టి.శివ ప్రసాద్ అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ గా వీరదాసరి క్రిస్టఫర్ ఎన్నిక.మైదుకూరు పట్టణంలోని డిసిఎల్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కౌన్సిల్ సమావేశాలలో జిల్లా కమిటీ ఎన్నికలలో బద్వేలుకు సముచిత స్థానం లభించింది. బద్వేలు ప్రాంతం నుండి జిల్లా అధ్యక్షులుగా మాదన విజయ కుమార్ ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శిగా బద్వేలు పట్టణంలోని గుప్తానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కేతగాని సుధాకర్ ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా కన్వీనర్ గా బద్వేలు మండలం లోని రాంనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న టి.శివప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ గా గోపవరం మండలం రాధాకృష్ణ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పి.ఎస్.హెచ్.ఎం పనిచేస్తున్న వీరదాసరి



కె.సుధాకర్, జిల్లా కార్యదర్శి.



టి.శివప్రసాద్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్.

క్రిస్టఫర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యాయ రంగంలో వీరు చేస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా కమిటీలో చోటు లభించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చేస్తున్న కృషికి యుటిఎఫ్ జిల్లా కమిటీ గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాల కోసం ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాలు చేపడతామన్నారు.

## వడ్డెర సమస్యల పరిష్కారం దిశగా



**ప్రత్తిపాడు,డిసెంబర్ 22(లక్ష్యం న్యూస్)**

పేరిచర్ల వడ్డెర సొసైటీల క్వారీ సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని,ఏపి వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరావుప్రత్తిపాడు MLA బూర్ల రామాంజనేయులు గారిని కలసి వడ్డెర సొసైటీల క్వారీ సమస్యలు తెలియపరిచి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా న్యాయం చేయమని కోరారు.పిమ్మట రామాంజనేయులు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్చటం జాతీయ పితను అవమానించటమే

**పెదకాకాని, డిసెంబర్ 22, లక్ష్యం న్యూస్ :**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఎం ల ఆధ్వర్యంలో సోమవారం పెదకాకానిలోని ఎన్టీఆర్ సర్కిల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) సిపిఐ (ఎం) మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి లు మాట్లాడుతూజాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి వికసిత భారత్ జీ రామ్ జి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపటం జాతీయ పితను అవమానపరచటమేనన్నారు చట్టం నుంచి మహాత్ముని పేరును తొలగించటం హేయమైన చర్యగా అభివర్ణించారు పేద ప్రజల పక్షాన వామపక్ష పార్టీలు పోరాడి సాధించిన హక్కుపై ప్రభుత్వం దాడి చేయడాన్ని ప్రజలు సహించరన్నారు, గతంలో కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులు ఉపాధి పథకానికి ఇచ్చేదని కొత్త చట్టం ప్రకారం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం చట్టం చేయడం వలన పేద రాష్ట్ర ప్రభుత్వాలపై నిధుల భారం పడటం వల్ల పేద రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేయలేవని తద్వారా ఈ పథకం నిర్వీర్యం అయ్యే అవకాశం ఉందఅన్నారు పేదలకు వేసవికాలంలో పనులు దొరకక ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన



ఈ చట్టం క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం దాగి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ఉపాధి సాధించేందుకు పేద ప్రజలు కష్టపడి సాధించిన హక్కుపై ప్రభుత్వం దాడినీ ఖండించారు వ్యవసాయ పనులకు కూలీలు అందుబాటులో ఉండేలా చేస్తామనేది పచ్చి మోసమేనన్నారు, మహాత్మా గాంధీ గౌరవార్థం ఉపాధి హామీ పథకానికి పెట్టిన పేరును శాశ్వతంగా ఉంచాలని సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించడంతోపాటు ఉపాధి కూలీలకు భద్రత కల్పించాలని వేసవి సమయంలో గుడారాలు వేయడంతోపాటు మజ్జిగ త్రాగునీరు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు లాంటి సౌకర్యాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కేతినేని అగస్టీన్, కోసం నాగిరెడ్డి, షేక్ బాసిదు, బొట్టు శ్రీనివాసరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, కోటిపల్లి సత్యనారాయణ, బొట్టు శ్రీనివాసరావు,రామిశెట్టి శ్రీనివాసరావు,గోపి, సుబ్బారావు,వి శివయ్య, సాంబయ్య, నారా ప్రసాద్, నౌడు సత్యనారాయణ,కె వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, సిహెచ్ విజయలక్ష్మి, దేవిక, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు తమవంతు ఆర్థిక సాయం



**కొల్లిపర డిసెంబర్ 22 (లక్ష్యం న్యూస్)**

కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకులు పోకూరి జోసఫ్ అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి పోకూరి జోసఫ్ కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున నక్క సంసోను, ఎక్స్ ఎంపీటీసీ , గోళ్ళ ప్రసాద్, కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్ తదితరులు కలిసి పోకూరి జోసఫ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..!

### జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

**కడప బ్యూరో డిసెంబర్, 22(లక్ష్యం న్యూస్):**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు,సూచించారుక్రింది స్థాయి,అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులుఖచ్చితంగా,పరిశీలించాలన్నారుపిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయంకేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు కలసపాడు మండలం చింతలపల్లె గ్రామానికి చెందిన కె.జాకోబ్ అను నాకు వృద్ధాప్య పింఛన్ మంజూరు. చేవలసిందిగా కోరుతూ అర్జీని సమర్పించారు. మైదుకూరు మండలం, సుంకులవారిపల్లె గ్రామానికి చెందిన సుమంత్ తండ్రి బాలయ్య నా కుమారుడు కు మతి స్టిమితం సరిగా లేనందున వారికీ పింఛన్ మంజూరు చేయవలసిందిగా అర్జీని సమర్పించారు. ప్రొద్దుటూరు మండలం గోపవరం



గ్రామానికి చెందిన జి.వెంకటరాయుడు తండ్రి కొండారెడ్డి నాకు రెండు చెవులు వినిపించవు ప్రభుత్వం తరుపున నాకు పింఛన్ మంజూరు చేయుదురని కోరుతూ అర్జీని సమర్పించారు.ఈకార్యక్రమంలో జడ్పి సిఇఓ ఓబుళమ్మ, డి.ఆర్.డి.ఏ. పి.డి. జి.రాజ్యలక్ష్మి ఎంప్లాయిమెంట్ మరియు టూరిజం శాఖ అధికారి సురేష్, డిప్యూటీ కలెక్టర్లు వెంకటపతి, శిరీష, రంగస్వామి మరియు ఎస్.ఎస్.ఏ.పిఓ. ప్రేమంత్ కుమార్, మెప్మా పిడి కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తి భారత్

**చల్లపల్లి డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తి భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు మొవ్వ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి మండలం లక్ష్మీపురం సెక్టార్ పరిధిలోని రామానగరం చల్లపల్లి పబ్లిక్ స్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సుజాత సరిత లీలావతి లతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన బాల్య వివాహ ముక్తి భారత్ 100 రోజుల కార్యక్రమం అన్ని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు చిన్నవయసులోనే వివాహాలు జరిపించడం చట్ట విరుద్ధమని బాలికలు 21 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం జరిపించాలని అన్నారు బాలికలు అన్ని రంగాలతో పాటు విద్యలో ముందంజలో ఉండాలని విద్య ఉంటేనే గౌరవం పొందగలుగుతారన్నారు అంతే కాకుండా బాలికలు ఉన్నత విద్య పూర్తి చేసిన తర్వాత వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడే విధముగా అభివృద్ధి చెందాలని సూచించారు పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని తెలుపుతూ పరిసరాల పరిశుభ్రత తో పాటు



వ్యక్తిగత శుభ్రతను పాటించాలన్నారు బాలికలు ఇంటి నుండి పాఠశాలకు వెళ్లే సమయంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తినుబండారాలు ఇచ్చిన మాట్లాడే ప్రయత్నం చేసిన వెంటనే సంబంధిత ఉపాధ్యాయులకు అంగన్వాడీ కార్యకర్తలకు సమాచారం అందించాలన్నారు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలుపుతూ ఆరోగ్య సూత్రాలను పాటించడంతోపాటు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు చిరుధాన్యాలు ఆకుకూరలు అధికంగా వాడాలని చెప్పారు లక్ష్మీపురం శివారు శివరామ దుర్గాపురం మండల పరిషత్ ప్రాథమిక



పాఠశాలలో నిర్వహించిన బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మి ధనలక్ష్మి రోజా లతోపాటు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ విశ్రాంతమ్మ ఆదిలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతోపాటు చదువుపై ప్రత్యేక దృష్టిని మళ్లించి ప్రతి ఒక్కరు ఉన్నత చదువులను అభ్యసించాలని సూచించారు ఈ కార్యక్రమం మొవ్వ ఐసిడిఎస్ సిడిపిఓ ప్రసన్న విశ్వనాథ్ పర్యవేక్షణలో నిర్వహించారు.

# దోమలను అంతరింప చేయడమే ప్రభుత్వ ధ్యేయం

## టి.నరసింహా రెడ్డి సబ్ యూనిట్ ఆఫీసర్



**బద్వేలు డిసెంబర్,22 (లక్ష్యం న్యూస్):**

దోమలను అంతరింప చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి అన్నారు. బద్వేలు మండలం, తిప్పనపల్లెలో దళితవాడ లో దాదాపు 300 ఇళ్లను సైపోనోత్రిన్ స్ప్రేయింగ్ చేశారు. డ్రైనేజీ కాలువలు ఇళ్లల్లో ప్రతి మూలలో స్ప్రేయింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, గత రెండు వారాల నుండి ఆ గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టి లార్వా, ఫీవర్ సర్వే చేయడం జరిగిందన్నారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినకూడదన్నారు. పుటాయ పల్లెలో కూడా లార్వా ,ఫీవర్ సర్వే చేయడం జరిగిందన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య మాట్లాడుతూ, సొంత వైద్యం ప్రమాదకరమన్నారు. మండలంలో ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులను, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. దోమల నివారణకు దోమతెరలు శ్రేయస్కరం అన్నారు. శుభ్రత పై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రభావతి, పల్స్ పోలియో సూపర్వైజర్ వీరి జనార్దన్ రావు ,వైద్య సిబ్బంది ఏఎన్ఎం మల్లే శ్వరి, సచివాలయం సెక్రటరీ సుజాత , జయమ్మ, స్వరూప రాణిలు పాల్గొన్నారు.

# మచిలీపట్నం కేడిసిసి బ్యాంక్ వద్ద సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా







**- ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొన్న ఉమ్మడి కృష్ణాజిల్లా ల సహకార ఉద్యోగులు**

**- సమస్యలపై గొంతెత్తి నినాదించిన సహకార ఉద్యోగులు**

**చల్లపల్లి డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్**

సహకార సంఘాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మచిలీపట్నం కేడీసీసీ బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో ఉమ్మడి కృష్ణా జిల్లాల సహకార సంఘాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఉదయం నుండి ప్రారంభమైన ధర్నా సాయంత్రం వరకు కొనసాగింది ఈ ధర్నాలు పాల్గొన్న సహకార సంఘాల ఉద్యోగులు సమస్యలపై గొంతెత్తి నినాదించడంతో ఆ ప్రాంతం నినాదాలతో మారుమ్రోగింది 2019 2024 తాలూకు పెండింగ్లో ఉన్న వేతన సవరణ చేయాలని ఇప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపులు చేయాలని సహకార సంఘాలలో పని చేసే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు అమలు అయ్యే రిటర్మెంట్ వయసు అమలు పరచాలని ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబ ఆధారము లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగి 20 లక్షలు తరిమి ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలని నినాదాలు చేశారు అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికీ పలుసార్లు సహకార సంఘాల ఉద్యోగులు వివిధ రూపాలలో నిరసన తెలిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కానీ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నట్లు తెలిపారు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమస్యలను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేయడంతో పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు బొల్లినేని రఘురాం జె రామాంజనేయులు సిహెచ్ రవికుమార్ తోట కృష్ణారావు వై వి వి రామ్మోహన్రావు శర్మ నరసింహారావు ఎన్ శ్రీనివాసరావు జి జి ఎన్ వి రామారావు చక్రవర్తి హనుమంతరావు తో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గాయత్రి స్కూల్ ఆవరణ లో

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**అనకాపల్లి,చోడవరం మండలం లక్ష్యం న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 22::**

అనకాపల్లి జిల్లా , చోడవరం మండలం, గవరవరం గ్రామం లో తేది: 21/12/2025 అనగా ఆదివారశీ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం గాయత్రి స్కూల్ వద్ద అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించడమైనది. ఈ కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు, గాయత్రి స్కూల్ యాజమాన్యం కలిసి ప్రారంభించారు. అలాగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గాయత్రి స్కూల్ యాజమాన్యం జి.పెద్దినాయుడు సార్, రెడ్డి శేషు మాస్టార్, ట్రస్ట్ చైర్మన్ గొశీప వెంకట రావు, వైస్ చైర్మన్ సింగంపల్కి అర్జున , సభ్యులు బొబ్బిలి సన్యాసి రావు, సిరికి వెంకట రమణ పాల్గొన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరశీ లో 76 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు & ఐ డ్రాప్స్ అందించడమైనది. అలాగే 30 మంది రోగులను కంటి ఆపరేషన్స్ కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్ లో ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ వైద్య శిబిరం లో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణలు డా.సత్యవతి, కాంప్ కో-ఆర్డినేటర్లు జోగారావు ,దుర్గా ప్రసాద్ గాయత్రి స్కూల్ స్టాప్ .మరియు వైద్య సిబ్బంది మొ..వారు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరా ప్రభుత్వ ధ్యేయం..!



జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరికరంటోళ్ల


**జనబాట" పోస్టర్లు, ఆన్‌లైన్ పోర్టల్‌ను ఆవిష్కరణ**

**కడప, డిసెంబర్ 22 :**

నిరంతరాయ విద్యుత్ సరఫరాను ప్రజలకు అందించడమే లక్ష్యంగా.. విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో "కరంటోళ్ల జనబాట" అనే వినూత్న కార్యక్రమానికి సంబంధించి విద్యుత్ శాఖ వారు ప్రచురించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించి, ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా కడప జిల్లాలో వినూత్నంగా "కరంటోళ్ల జనబాట" అనే కార్యక్రమానికి విద్యుత్ శాఖ వారు శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. విద్యుత్ వినియోగదారులకు గరిష్ట స్థాయిలో సేవలు అందించడమే ఈ పోర్టల్ ప్రధాన లక్ష్యమన్నారు. సంస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని, సంతృప్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలను ఆయన తెలియజేస్తూ.. ప్రతి మంగళ, శుక్రవారాల్లో విద్యుత్ శాఖ అధికారులు నేరుగా గ్రామాలు, వాడలు మరియు హాబిటేషన్లను క్షేత్రస్థాయి పర్యటనల చేసి సందర్శిస్తారన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు మరియు ఇతర విద్యుత్ వ్యవస్థ లోపాలను అధికారులు స్వయంగా గుర్తిస్తారు. అంతేకాకుండా అధికారులు గ్రామస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి విద్యుత్ సమస్యలను తెలుసుకొని పరిశీలిస్తారన్నారు. క్షేత్ర స్థాయిలో గుర్తించిన సమస్యలను వెంటనే "కరంటోళ్ల జనబాట" ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపడతారన్నారు. విద్యుత్ శాఖవారు చేపట్టిన ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ పీడీసీల్ కడప సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్.ఈ)ఎస్.రమణ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఐసీ గోల్డెన్ జూబ్లీ స్కాలర్షిప్ కు ఓ బులేసిన

# పల్లె విద్యార్థినులు ఎంపిక



**మాచర్ల డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్**

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎల్ ఐసీ ప్రవేశపెట్టిన గోల్డెన్ జూబ్లీ స్కాలర్షిప్ కు దుర్గి మండలం ఓబు లేసుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు పల్లె దివ్య మల్లిక, గుమ్మతి భవ్యశ్రీ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై శ్రీనివాసరావు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన ఈ ఇద్దరు విద్యార్థినులు 600కు గాను 580 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం మరియు ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులు నిరంతరం శ్రమించి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థినులు దివ్యమల్లిక, భవ్యశ్రీలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు






**పెదకాకాని, డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్ :**

గుంటూరు జిల్లా ఎస్పీ వకూల్ జిందల్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా అమలు చేస్తున్న సంకల్పం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని వెనిగళ్ళ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల నందు పెదకాకాని సిఏ నారాయణ స్వామి,ఎస్ఐ రామకృష్ణ వైనిగండ్ల స్కూల్ హెడ్ మాస్టర్ అధ్యాపకులు అధ్యాపక ఇతర సిబ్బందితో మారక దవ్యాల కు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది . పెదకాకాని సిఐ నారాయణ స్వామి మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి గంజాయి గురించి మత్తు పదార్థాల గురించి ఏమైనా సమాచారం, తెలిసిన పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు , బానిస అయి జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అన్నారు. అనంతరం పెదకాకాని సిఐ నారాయణస్వామి, విద్యార్థులు తో మారక దవ్యాలు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో ఇద్దరు టీడీపీ కార్యకర్తల దారుణ హత్య




**దుర్గి : 22 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

పల్నాడు ప్రాంతం జంట హత్యలతో మరోసారి ఉలిక్కిపడింది. దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో ఆదివారం రాత్రి సుమారు పదకొండు గంటల సమయంలో అన్నదమ్ములైన కొత్త శ్రీరాం మూర్తి (44), ఆయన సోదరుడు హనుమంతు (35) దారుణంగా నరికి చంపారు. ముందుగా అడిగొప్పలలోని ఇంటిలో ఉన్న శ్రీరాం మూర్తిని హతమార్చిన దుండగులు ఆ తరువాత గ్రామ సమీపంలోని శ్రీ నీలంపాటి లక్ష్మీఅమ్మవారి ఆలయం వద్ద ఉన్న ఆయన సోదరుడు హను మంతును కత్తులతో నరికి చంపారు. హతులు ఇరువురు టీడీపీ కార్యకర్తలు కాగా వారిని ఎవరు చంపారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గ్రామంలో టీడీపీలో చురుకుగా ఉండే వేగంటి నరేషు వీరిరువురు అనుచరులుగా ఉండేవారని పోలీసులు అనుకుంటున్నారు. అయితే నరేష్ వర్గీ యులే ఈ హత్యలకు పాల్పడి ఉంటారని పోలీ సులు అనుమానిస్తున్నారు. సుమారు రెండు వారాల క్రితం నరేష్ అత్తపై శ్రీరాంమూర్తి దాడి చేసి తల పగలగొట్టాడు. ఆ సమయంలో నరేష్ శ్రీరాంమూర్తిపై గొడవపడకుండా అత్తను ఆస్ప త్రికి తీసుకెళ్లాడు. తన అత్తపై దాడి చేయడాన్ని జీర్ణించుకోలేక ఈ దారుణానికి పాల్పడి ఉంటా దని అనుమానిస్తున్నారు. హతుల్లో ఒకరైన హను మంతు శ్రీ నీలంపాటి లక్ష్మీ అమ్మవారి ఆలయ చైర్మన్ యాగంటి వెంకటేశ్వర్లు కారు డ్రైవర్గా పనిచేస్తున్నాడు. గతంలో అడిగొప్పల పల్నాడు ప్రాంతంలోని అతిపెద్ద ఫ్యాక్షన్ గ్రామంగా ఉండేది. హత్యల ఘటనకు సంబంధించి కారంపూడి సీఐ టి. శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారుమృతుల తండ్రి కొత్త శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ హత్యలకు గల కారణాలను పల్నాడు జిల్లా ఎస్పీ పరివేక్షణలో అన్ని కోణాల్లో విచారిస్తున్నామని, నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి పట్టుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
మంగళవారం ,23-12-2025

# కుటుంబాల కోసం ప్రార్థన చేస్తున్నట్లే మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వం కోసం ప్రార్థించండి

- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు
- ఏసుక్రీస్తు మార్గంలో ముఖ్యమంత్రి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.
- ఇళ్లు లేని పేదల సొంతింటి కల నిజం చేస్తాం
- టిడ్కో గృహసముదాయాల వద్ద దివ్య శాంతి నిలయం దైవజనులు నందమూరి క్రిస్టర్ ఆధ్వర్యంలోసెమీ క్రిస్మస్ వేడుకలు.



**చిలకలూరిపేట డిసెంబర్ - 22 (లక్ష్యం న్యూస్ ):-**
స్థానిక టిడ్కో గృహ సముదాయం 52 ఎకరాల విస్తీర్ణంలోని ఎన్టీఆర్ నగర్ లో, దైవజనులు నందమూరి క్రిస్టర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. ముందుగా క్రిస్మస్ కేక్ ని కట్ చేసి భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమానవాళి జీవితాల్లోని చీకట్లు తొలగించి, వెలుగులు నింపేందుకే ప్రభువు దేవుని దూతగా భూమిపైకి వచ్చాడని, ఆయన జననమే మనందరికీ గొప్ప పండుగని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.క్రైస్తవ సమాజాన్ని, స్థానికుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. జీసస్ మార్గంలోచంద్రబాబు పేదలజీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.కూటమిప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి విశేష కృషి చేస్తోందని, పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ఇళ్లు లేని పేదలకు మార్చినాటికి టిడ్కో గృహాలు కేటాయిస్తామని, అర్హులైన వారు తమ వివరాల దరఖాస్తుల్ని మున్సిపల్ ఛైర్మన్ కు అందించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేటలో నేనుండగా పేదలెవరూ తమకు ఇల్లు లేదని బాధపడటానికి వీల్లేదని, వారి సొంతింటి కలను కూటమి ప్రభుత్వంలోనే నిజం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ జీసస్ చూపిన మార్గంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు శ్రమిస్తున్నాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రతి క్రైస్తవ సోదరుడు.సోదరి తమ కుటుంబాలు, జీవితాలకోసం ప్రార్థించినట్టే, కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలోఉండేలా కరుణామయుడిని ప్రార్థించాలన్నారు. విశ్వప్రభువు దూతగా క్రైస్తవుల సంతోషం కోసం పాస్టర్ క్రిస్టర్ నిత్యం ప్రార్థిస్తున్నారని, ఆయన అందిస్తున్న సేవల్ని అందరూ గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లీలావతి వైద్యశాల నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

వైద్యురాలు లావు సుష్మ
యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ,శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణం చేయాలి.
ప్రేమ, కరుణ, శాంతి అంటే మానవ సంబంధాలలోని లోతైన అనుభూతులు.
ప్రేమ అనేది ఒక వ్యక్తి పట్ల గాఢమైన అనురాగం, అనుబంధం, శ్రద్ధ, సంరక్షణ.
కరుణ అనేది ఇతరుల కష్టాలను అర్థం చేసుకుని, వారికి సహాయం చేయమని ప్రేరేపిస్తుంది ఉదాహరణకు తల్లి తన బిడ్డను చూసుకున్నట్లు.
శాంతి అనేది ప్రేమతో కూడిన జీవితానికి ఒక ఫలితం.
వైద్యులు, వైద్య సేవల్లో రోగుల పట్ల మానవత్వంతో వ్యవహరించడమే నిజమైన సేవ.



**చిలకలూరిపేట, డిసెంబర్ - 22 (లక్ష్యం న్యూస్)**
పట్టణంలోని ప్రముక లీలవతి ప్రవేట్ వైద్యశాల నందు సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహణ సంచాలకులు వైద్యురాలు లావు సుష్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యురాలు సుష్మ కేక్ కట్ చేసి వైద్యశాలలో ఉన్న సిబ్బందికి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం వైద్యురాలు సుష్మ మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ,శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణం చేయాలని ఆమె తెలిపారు.ప్రేమ, కరుణ, శాంతి అంటే మానవ సంబంధాలలోని లోతైన అనుభూతులు అని ఆమె అన్నారు. శాంతి అనేది అంతర్గత ప్రశాంతత, బాహ్య ప్రపంచంతో సామరస్యం, ఇది ప్రేమ, కరుణల నుండి పుడుతుంది, ఇవన్నీ మానవ జీవితానికి ప్రాథమికమైనవి ప్రేమ అనేది ఒక వ్యక్తి పట్ల గాఢమైన అనురాగం, అనుబంధం, శ్రద్ధ, సంరక్షణ. ఇది స్వీయ-ప్రేమతో ప్రారంభమై, ఇతరులకు విస్తరిస్తుంది. అభిరుచి తో కూడిన ప్రేమ, పరస్పర గౌరవం, నమ్మకం, అనుబంధంతో కూడిన కరుణామయ ప్రేమ వంటివి ఉంటాయి అని ఆమె తెలిపారు.ఇది మానసిక శ్రేయస్సుకు, ఆరోగ్యకరమైన సంబంధాలకు ఆధారం అని అన్నారు.కరుణ అనేది ఇతరుల బాధను చూసి, దాని నుండి వారిని విముక్తం చేయాలనే కోరిక, సానుభూతి, జాలి అని ఆమె అన్నారు. ఇది ఇతరుల కష్టాలను అర్థం చేసుకుని, వారికి సహాయం చేయమని ప్రేరేపిస్తుంది ఉదాహరణకు తల్లి తన బిడ్డను చూసుకున్నట్లుగా అని అన్నారు.ఇది క్రూరత్వానికి వ్యతిరేకం,సంబంధాలను నిలబెడుతుంది, మానవత్వానికి మూలం అని తెలిపారు. శాంతి అనేది అంతర్గత ప్రశాంతత, బాహ్య ప్రపంచంతో సామరస్యం అని అన్నారు. ప్రేమ, కరుణ వంటి గుణాలు మనలో శాంతిని పెంపొందిస్తాయి, శాంతి అనేది ప్రేమతో కూడిన జీవితానికి ఒక ఫలితం,సంక్షిప్తంగా, ప్రేమ అనేది ఒక అనుభూతి, కరుణ అనేది దాని నుండి పుట్టే చర్య, శాంతి అనేది ఆ రెండింటి కలయికతో లభించే అంతర్గత స్థితి అని ఆమె అన్నారు. ముఖ్యంగా వైద్యులు వైద్య సేవల్లో రోగుల పట్ల మానవత్వంతో వ్యవహరించడమే నిజమైన సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, సిబ్బంది, ఇతర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుదాం







**చల్లపల్లి డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్**
బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు సోమవారం అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని చల్లపల్లి మదర్ తెరిసా స్కూల్లో బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆదిలక్ష్మి మాట్లాడుతూ పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ ప్రసన్న విశ్వనాథ ఆదేశాల మేరకు నిర్వహించగా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి దుర్గ శివకుమారి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అత్యున్నత ప్రమాణాలతో ట్రైనీ కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ





- క్రమశిక్షణతో, నిజాయితీగా శిక్షణను పూర్తిచేసుకోవాలిఫిట్ నెస్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- అత్యాధునిక సైబర్, కంప్యూటర్ ల్యాబ్ లను సద్వినియోగం చేసుకుని సైబర్, ఫైనాన్సియల్ నేరాల దర్యాప్తు విధానంపై అవగాహన పెంపొందించుకోవాలి9 నెలల శిక్షణ నిమిత్తం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి విచ్చేసిన ట్రైనీ కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

**కడప బ్యూరో డిసెంబర్ 22(లక్ష్యం న్యూస్):**
కొత్త తరం పోలీసింగ్ కు అనుగుణంగా అనుభవజ్ఞులైన పోలీస్ అధికారులు ఇచ్చే శిక్షణను ట్రైనీ కానిస్టేబుళ్లు సద్వినియోగం చేసుకుని సమర్ధవంతంగా పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. సోమవారం నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో (డి.పి.టీ.సి) లో అనంతపురం జిల్లాకు చెందిన సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్లు 194 మందికి, అలాగే 11 వ బెటాలియన్ శిక్షణ కేంద్రం లో శిక్షణ పొందే ఏ.పి.ఎస్.పి కి ఎంపికైన కానిస్టేబుళ్లు 330 మందికి 9 నెలల పాటు ఇచ్చే ట్రైనింగ్ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముందుగా పోలీస్ కానిస్టేబుల్ శిక్షణకు విచ్చేసిన వారికి జిల్లా ఎస్.పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ట్రైనీ కానిస్టేబుళ్లకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ట్రైనింగ్ కు అత్యున్నత ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలను డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ శాఖగా కానిస్టేబుల్ నుండి ఎలాంటి విధులు కోరుకుంటున్నామో మీకు ఇవ్వడం జరిగిందని, వంద శాతం క్రమశిక్షణ, నిజాయితితో విశేష అనుభవమున్న పోలీస్ అధికారులు అందించే శిక్షణను వినియోగించుకోవాలన్నారు.పోలీస్ శిక్షణ కేంద్రంలోని అత్యాధునిక సైబర్, కంప్యూటర్ ల్యాబ్ లను సద్వినియోగం చేసుకుని సైబర్, ఫైనాన్సియల్ నేరాల దర్యాప్తు విధానంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారుఫిట్ నెస్ పై శ్రద్ధ వహించాలని ఎస్.పి సూచించారు.శిక్షణలో భాగంగా ఎక్కడైనా అర్ధం కాని పక్షంలోఅధికారులను మరోసారి అడిగి తెలుసుకోవాలన్నారు.ఏదైనా సమస్య ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్.పి తెలిపారు. ట్రైనీ కానిస్టేబుళ్ల సౌకర్యార్థం 'సజెషన్ బాక్స్' ఏర్పాటు చేసినట్లు, సలహాలు, సూచనలు వ్రాసి అందులో వేయవచ్చున్నారు. ట్రైనింగ్ లో భాగంగా నిర్దేశిత ప్రమాణాలతో నిర్వహించే మిడ్ టర్మ్, ఫైనల్ పరీక్షలను తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందని జిల్లా ఎస్.పి తెలిపారు.ఈ కార్యక్రమంలో 11 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ కె.ఆనంద రెడ్డి అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు గారు, ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పి బి.రమణయ్య కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం కడప నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీలు స్వీకరించి - సమీక్షించి - పరిష్కరించి - కలెక్టర్





- పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి.
- పర్యాటక రంగం జిల్లా అభివృద్ధికి కీలకం.
- 22 ఏ భూ సమస్య పరిష్కారంకై కలెక్టరేట్ లో జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఏర్పాటు.

**బాపట్ల బ్యూరో డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్**
**పీజీఆర్ఎస్:-** పీజీఆర్ఎస్ లో నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలపై విచారణ, తనిఖీ జరగాలన్నారు. వ్యక్తి శాఖలో 150 పెండింగ్లో ఉండగా, వివిధ శాఖల్లో పెండింగ్ అర్జీలను పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. అలాగే మండల స్థాయిలో అద్దంకి మండలంలో 760 అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. అన్ని అర్జీలను చిత్తశుద్ధితో తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి 3,600 ఇ-ఫైల్స్ చేశారని అభినందించారు. ఐదు శాఖల జిల్లా అధికారులు ఇంతవరకు ఇ-ఫైల్స్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి కార్యాలయం నుంచి ఇ-ఫైల్స్ విధానంలోనే దస్త్రాలు రావాలన్నారు.
**పర్యాటక రంగం:-** పర్యాటక రంగం బాపట్ల జిల్లా అభివృద్ధికి కీలకం కానుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తన పరిధిలో ఉన్న వాటికి కలెక్టర్ అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. పర్యాటక రంగం సంరక్షణ, స్వచ్ఛత చాలా ప్రాముఖ్యమని కలెక్టర్ చెప్పారు. అధికారులందరూ సమష్టిగా పనిచేస్తేనే జిల్లా అభివృద్ధిపై మంచి ఫలితాలు వస్తాయన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగంగా అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. సూర్యలంకలో అభివృద్ధి పనులు ఇప్పుడే మొదలయ్యాయన్నారు. భూమి కేటాయింపుపై సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ అధికారుల పనితీరు అభినందనీయమన్నారు. బీచ్ ల వద్ద ప్రతి సోమవారం పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక డ్రైవ్ జరగాలన్నారు.
**జి ఆర్ డబ్ల్యు ఎస్:-**22ఏ భూ సమస్య పరిష్కరం కోసం జిల్లా కలెక్టరేట్ లో జి ఎస్ డబ్ల్యు ఎస్,(GSWS) ద్వారా కొత్తగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. 22 ఏ భూ సమస్యల పరిష్కరం కోసం జిల్లా కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా 22 ఏ భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ / వార్డు సచివాలయం సర్వీసెస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, 22ఏ భూ సమస్యలు పరిష్కరం చేయాలని అర్జీలు తీసుకొని అర్జీదారులు జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ కు వస్తుంటారని,22 ఏ భూ సమస్యల తొలగించుటకు ముందుగా గ్రామ, వార్డు సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్న విషయం అర్జీదారులకు తెలియక వస్తుంటారని అలాంటి వారి కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు 22 భూ సమస్యల పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా 22 ఏ భూ సమస్యల పరిష్కరించుకోవచ్చునని దీన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. **ఆహారకల్తీ హానికరం:-** ఆహార పదార్థాలలో కల్తీలు ఉంటే ప్రజల ఆరోగ్యానికి హానికరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వినియోగదారుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆహార భద్రత నాణ్యతశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రాలు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ లో విడుదల చేశారు.నాణ్యంగా సురక్షితమైన ఆహార పదార్థాలతోనే ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఆహార పదార్థాలలో కల్తీలు అధికంగా వస్తున్నందున ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార పదార్థాల ఉత్పత్తులను ప్రజలు పరిశీలించాలన్నారు. రంగులు వినియోగించే ఆహార పదార్థాలు ప్రజారోగ్యానికి హానికరమన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఆహార భద్రతపై అవగాహన పొందాలన్నారు. ఆయాకార్యక్రమాలలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, గుంటూరు డిప్యూటీ సీఈవో కృష్ణ, డి ఎస్ ఓ జమీర్ బాషా, ఆహార భద్రత తనిఖీ అధికారి ప్రణీత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఉపాధి పథకాన్ని తిరస్కరించాలి

## జిల్లా కలెక్టర్ కు కాంగ్రెస్ పార్టీ వినతి పత్రం

కడప డిసెంబర్,22(లక్ష్యం న్యూస్):
కేంద్రం లోని మత విద్వేష ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపాధి కరువు చేసేందుకు తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ' పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరస్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపవినతిపత్రం,సమర్పించారు. 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ను అమలు చేసే విధంగా కొత్త పథకాన్ని తిరస్కరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కొత్త పథకాన్ని రాష్ట్రంలో పూర్తిగా నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు . యూపీఏ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ద్వారా ఇప్పటివరకు 87 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ కూలీలు, కార్మికులు ఉపాధి పొందుతున్నట్లు వివరించారు. కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా అమలు చేసిన సదరు పథకాన్ని రాజకీయ కక్ష, దురుద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ సదరు పథకాన్ని రద్దుచేసి, ఈ కొత్త ఉపాధి పథకం



తీసుకురావడంపై కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతి సంవత్సరం పదివేల కోట్ల రూపాయలు పూర్తిస్థాయి నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఆర్థికంగా చతికిలపడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపాధి పరంగా ఎంతో ప్రయోజనం చేకూరు తోందని తెలిపారు.కానీ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం వాటా రూ. 6000 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం వాటా 4000 కోట్ల రూపాయలు గా నిర్దేశించారన్ని తెలిపారు.ఈ విధంగా మహాత్మా గాంధీ ఉపాధి పథకంతో పాటుగా కొత్త ఉపాధి పథకం కూడా పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నాడని ధ్వజమెత్తారు. అలాగే రాష్ట్రంపై అదనపు భారం మోపినట్లు విమర్శించారు. ఈ కొత్త పథకంలో పని దినాలను పూర్తిగా తగ్గించడం వల్ల ఉపాధి కరువు పథకంగా కొత్త పథకం అమలు కావునట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి పథకం ద్వారా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 25 కోట్ల పని దినాలను అమలు చేసి అగ్రస్థానంలో ఉందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్రంలో భాగస్వామ్యైన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కొత్త ఉపాధి చట్టాన్ని తిరస్కరించాలని పునరుద్ఘాటించారు. లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆందోళ నలు చేపడుతుందని హెచ్చరించారు.మహాత్మా గాంధీ పేరును తొలగించడం తో ప్రధాని నరేంద్ర మోడీ దేశద్రోహానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు హమీద్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శులు కమల్ భాష, రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త నాయకత్వం సమన్వయంతో పనిచేసి పార్టీ సామర్థ్యం పెంచాలి : ప్రత్తిపాటి

## - రాష్ట్రంలో లోక్ సభ అధ్యక్షుడిగా ఎంపికైన ఏకైక మైనారిటీ నాయకుడు జాన్ సైదా















**చిలకలూరిపేట డిసెంబర్ - 22 (లక్ష్యం న్యూస్ ):-**
నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులైన షేక్ జాన్ సైదా సోమవారం ఉదయం శాసనసభ్యులు ప్రత్తిపాటిని స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఘనంగా సత్కరించి నియోజకవర్గ పార్టీశ్రేణుల్ని వారికి ప్రత్తిపాటి పరిచయం చేశారు. తదనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎంపికలో టీడీపీ అధినాయకత్వం నిర్ణయం అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ ప్రాంతీయ సమీకరణలు, సామాజిక వర్గాల్లో సమతూకం పాటించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.జనాభా ప్రాతిపదికన అన్నివర్గాలకు ప్రాముఖ్యత ఇస్తూ సోషల్ ఇంజనీరింగ్ కు ప్రాధాన్యత ఇచ్చి అనుభవం, యువరక్తం మేళవింపుతో అభ్యర్థుల్ని ఎంపికచేయడం పార్టీ బలోపేతానికి, ప్రజాకర్షణ పెంపున కు తోడ్పడుతుందన్నారు. రాష్ట్రంలో లోక్ సభ అధ్యక్షుడిగా ఎన్నికైన ఒకే ఒక మైనారిటీ నాయకుడు జాన్ సైదా అని అన్నారు. పల్నాడుజిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ముస్లిం మైనారిటీల ప్రాబల్యం అధికంగా ఉండటం కూడా అందుకు ఒక కారణమన్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజకీయ నేపథ్యమున్న సీనియర్ నాయకుడు నల్లపాటి రాముని నియమించడం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందన్నారు. ఇద్దరు నాయకులు సమన్వయంతో కూటమిప్రభుత్వ పనితీరు, సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి టీడీపీ సామర్థ్యం పెంచాలని ప్రత్తిపాటి సూచించారు. టీడీపీ అన్నివిధాల అండగా ఉండి సహకరిస్తామని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు జాన్ సైదా మాట్లాడుతూ టీడీపీ ముస్లింల పక్షమని చెప్పేందుకు నాకు అప్పగించిన బాధ్యతలే నిదర్శనం నా ఎంపికకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులు, మాజీమంత్రులు. కీలక నేతలతో పాటు, పార్టీ కేడర్ నుసమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాను. టీడీపీ ముస్లింల పక్షాన ఉంటుందని, మైనారిటీలకు అండగా నిలిచి, వారి సంక్షేమానికి పాటుపడుతుందని చెప్పేందుకు తనకు అప్పగించిన బాధ్యతలే నిదర్శనం. సీనియర్ నాయకుల సూచనలు, సలహాలతో యువనేతల సమన్వయంతో పార్టీని పార్లమెంట్ వ్యాప్తంగా అన్ని వర్గాలకు చేరువ చేసేందుకు, ఓటు బ్యాంకు పెంచేందుకు శాయశక్తులా కృషి చేస్తాను. అని జాన్ సైదా తెలిపారు. సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు,టీడీపీ నాయకులు , పెదకూరపాడు నియోజకవర్గం టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జాతీయ గణిత దినోత్సవం వేడుకలు LA ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు.వి. సుబ్బారావు గారి నాయకత్వంలో ప్రారంభం



మచిలీపట్నం డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్
మండల విద్యాశాఖాధికారి శ్రీ దుర్గా ప్రసాద్ గారు, ణజజుదీ సెక్రటరీ శ్రీ విజయ్ గారు, శ్రీ గరికపాటి గోపీచందు గారు, ఎూూ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మీ గారు మరియు ఎూూ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. శ్రీరామ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు.వి. సుబ్బారావు గారు ప్రసంగిస్తూ, విద్యార్థుల జీవితంలో వైజ్ఞానిక దృక్పథం మరియు గణిత విజ్ఞానం అత్యంత కీలకమని తెలిపారు. శాస్త్రీయ ఆలోచన విద్యార్థుల్లో తార్కిక శక్తిని, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు పరిశోధనా ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే, ప్రపంచ స్థాయిలో ఉన్న మల్టీనేషనల్ కంపెనీలలో సీఈఓలుగా పనిచేస్తున్న భారతీయులను ఆదర్శంగా తీసుకొని, ఉన్నత లక్ష్యాలను సాధించాలంటూ విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ



ప్రదర్శనలో పాఠశాలలో మొత్తం 196 వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా స్థాయిలోని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించారు.

# వివా వివిఐటియూ యువజనోత్సవం ఉరకలెత్తిన ఉత్సాహం

**పెదకాకాని, డిసెంబర్ 22. లక్ష్యం న్యూస్ :**
వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ నందు జాతీయస్థాయి యువజనోత్సవం వివా-వివిఐటియు 2025-26 వేడుకలు ఘనంగా ముగిసాయి. రెండవరోజు యువజనోత్సవంలో భాగంగా నిర్వహించిన సాంకేతిక, సాంస్కృతిక క్రీడలు యువతను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కేరింతలతో ప్రాంగణం మారుమ్రోగింది. ఆటపాటలతో విద్యార్థులు ఉర్రూతలూగించారు. విద్యార్థులలో అపరిమిత సామర్థ్యాలను ప్రోత్సహిస్తూ, వారిలోని అంతర్గతశక్తిని వారే గ్రహించే విధంగా ఈ వేడుకలు సాగాయి. 20,000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకలలో సాహితీ ప్రహేళిక, ఆధునిక అష్టావధానం, జానపద శాస్త్రీయ నృత్యం సంగీతం వంటి సాంస్కృతిక అంశాలతో పాటుగా ది త్రోన్ ఛాలెంజ్, సైబర్ క్లాష్, బ్రెయిన్ బజ్, కాంపోనెంట్స్ క్లాష్, ఎలక్ట్రోబిడ్జ్, వైర్ వార్స్, క్యాడ్ బిల్డర్స్ వంటి సాంకేతిక అంశాలలో పోటీలు నిర్వహించారు. బాస్కెట్‌బాల్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఖోఖో క్రీడలు ఉత్కంఠతో సాగాయి. విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్ మాబ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగింపు వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య, వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ వేడుకలో ఛాంపియన్ చిత్రబృందం హీరో రోషన్, హీరోయిన్ అనస్వరారాజన్ బృందం మరియు వానర చిత్రబృందం హీరో అవినాష్ తిరువీధుల, హీరోయిన్ సిమ్రాన్ చౌదరి సందడి చేసారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ యువజన ఉత్సవాల నిర్వహణ వెనుక గొప్ప ఉద్దేశం ఉంటుందని, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాల పెంపుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆరోగ్యం, భావోద్వేగాల సమతుల్యత,మంచి ఆలోచన విజయాన్ని అందిస్తుందని తెలిపారు. ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకుంటూ సెల్ఫ్ లర్నింగ్ కెపాసిటీ పెంచుకోవడం ద్వారా మంచి ఉద్యోగాలు సాధించవచ్చని పేర్కొన్నారు. వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు ఈ యువజనోత్సవంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారని, మంచి అనుభూతులతో



సంతోషంగా గడిపారని తెలిపారు. వివిఐటి విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ మాట్లాడుతూ విద్యార్థులు విజయవంతంగా ఈ యువజనోత్సవాన్ని నిర్వహించారని వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుదలకు ఈ కార్యక్రమం దోహదపడిందని తెలిపారు.ఈకార్యక్రమములో వైస్ ఛాన్సలర్ ప్రొవ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డా॥ వై. మల్లికార్జున రెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్ డా॥ కె.గిరిబాబు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# గొప్ప సంకల్పంతో ముస్తాబు కార్యక్రమం ప్రారంభం

## రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత











విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రతతోనే సాధ్యం: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్లిలిఎంజేపీ స్కూల్, ఆశ్రమ పాఠశాల హాస్టల్లో ముస్తాబు కార్యక్రమం ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యేలిమోపిదేవి: డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సంకల్పంతో ముస్తాబు కార్యక్రమం ప్రారంభించినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవితమ్మ తెలిపారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమాన్ని మోపిదేవి మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, మండలి వెంకట కృష్ణారావు మత్స్యకార బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో రాష్ట్ర మంత్రి సవితమ్మ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం అన్నారు. క్రమశిక్షణ, పరిశుభ్రతలో పేరొందిన ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు ముస్తాబు కార్యక్రమానికి ఆదర్శంగా నిలవాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందించడంతోపాటు, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించి ప్రభుత్వం ముస్తాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి విద్యార్థి యూనిఫామ్ నీటుగా ఉండాలన్నారు. విద్యార్థులు తమ క్లాస్ రూమ్, వాష్ రూమ్, క్రీడా మైదానం, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భావితరాలుగా ఎదిగే నేటి విద్యార్థులలో చైతన్యం నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొన్నివేల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకు మాక్ అసెంబ్లీ, యోగాంధ్ర, స్పోర్ట్స్, మెగా పీటీఎం నిర్వహించినట్లు తెలిపారు. ఈ పాఠశాల ఈ విద్యా సంవత్సరం కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, ట్రిబుల్ ఐటీలో పది సీట్లు సాధించాలని పిలుపునిచ్చారు. విద్యాభివృద్ధి ద్వారా భావితరాల భవిష్యత్ కోసం విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతను మెరుగుపర్చే ఆలోచనతో వారి కోసం వాష్ బేసిన్, అద్దం, దువ్వెన ఏర్పాటు చేయటమే కాకుండా, గ్రూప్ లీడర్, ప్రత్యేక సిబ్బందితో ప్రత్యేక శ్రద్ధ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రతతోనే సాధ్యమనే నినాదంతో ప్రభుత్వం ముస్తాబు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పరిశుభ్రత కొరవడితే అనారోగ్యం కలుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి గోళ్లు కత్తిరించుకోవడం, చేతుల పరిశుభ్రత, దంత సంరక్షణ తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ పాఠశాలలో విద్యార్థుల కోసం అదనపు గదులు నిర్మించాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మంత్రిని కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదనపై స్పందించిన మంత్రి అదనపు తరగతి గదులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పక్కనే ఉన్న ఆశ్రమ పాఠశాల వసతి గృహంలోను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుతో కలిసి ముస్తాబు కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం భుజించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలు తెలుసుకున్నారు. తమకు డైనింగ్ హాల్, లైబ్రరీ పుస్తకాలు కావాలని విద్యార్థులు మంత్రిని కోరారు. విద్యార్థుల చొరవను మంత్రి అభినందించి, మంజూరు చేస్తామని తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణ్, బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ మల్లికార్జునరావు, ఎంజేపీ స్కూల్స్ సొసైటీ సెక్రటరీ పీ.మాధవిలత, జేడీ శ్రీధర్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర, డీబీసీడబ్ల్యూఓ రమేష్, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ షాహేదుల్లా, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, సర్పంచ్ నందిగం మేరీరాణి, ఎస్ఎంసీ చైర్మన్ నాగబాబు, ప్రిన్సిపాల్ కే.వీరరవి, ఎంఈఓలు జీ.ఎన్.బీ.గోపాల్, ఏ.వెంకటరమణ, హెచ్.డబ్ల్యూ.ఓ సురేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సంప్రదాయాన్ని అనుసరించాలి స్వామి పార్థసకానంద మహరాజ్





బద్వేలు డిసెంబర్,22 (లక్ష్యం న్యూస్): సంప్రదాయాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలనీ, అదే మన జీవితాన్ని విజయపథం వైపు నడిపిస్తుందని స్వామి పార్థసకానంద మహరాజ్ అన్నారు.నేడు శ్రీ రాచపూడి నాగభూషణం హెల్త్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన సాంప్రదాయ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మంచిసంప్రదాయాలను అలవర్చుకుని రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటేనే కళాశాల వాతావరణం మరింత సానుకూలంగా మారుతుందని, అలాగే వారి విద్యాభ్యాసం ఆహ్లాదకరంగా సాగుతుందని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ తెలిపారు. క్రమశిక్షణతో ఉంటే ఏ సమస్యనైనా సులభంగా పరిష్కరించే మార్గం దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి షాహిన బీపీటీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.అరుణ్ జిత్ షాజీ,బి.ఎస్.సి ఎం.ఎల్.టీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.కె.సుమన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్యకారుల కళ సాకారం చేసిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

- రూ.5 కోట్లతో నూతన సీసీ రహదారుల నిర్మాణం
- రేపు రహదారులను ప్రారంభించనున్న ఎంపీ,ఎమ్మెల్యే



విజయపురిసౌత్ : 22 డిసెంబర్ (లక్ష్యం న్యూస్) నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణ సమయం నుంచి అభివృద్ధి కి నోచుకోని విజయపురిసౌత్ లోని మత్యకారుల సాగర్ క్యాంపు కాలనీ లో మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కృషి తో రూ.2.6 కోట్లతో నూతన సీసీ రహదారులను నిర్మించారు.2.5 కీమీ మేర మత్యకారుల కాలనీ రహదారుల నిర్మాణం తో పాటు ఎయిర్ స్ట్రిప్,కుడి కాలువ బయ్యారం రహదారిని రూ.2.4 కోట్లతో చేపట్టిన నిర్మాణం పూర్తి అయింది. రేపు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు,ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేతుల మీదుగా నూతన రహదారులను ప్రారంభించనున్నారు.త్వరలో మత్యకారుల కాలనీ లో డ్రెయిన్ లు,ఇంటింటికీ తాగునీటి కుళాయి లు,విద్యుత్ వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నారు.70 ఏళ్ల నిరీక్షణ అనంతరం మత్యకారుల సాగర్ క్యాంపు కాలనీ లో నూతన సీసీ రహదారులను నిర్మించడంతో స్థానిక మత్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మత్యకారుల కాలనీ లో నూతన సీసీ రహదారులను నిర్మించి మత్యకారుల 70 ఏళ్ల కళ సాకారం చేశారని కూటమి నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాటలతో కాకుండా చేతలతో అభివృద్ధి ని చూపిస్తుండటం తో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# 30 ఏళ్లు ముందుకు కాదు..

## నేరుగా రాతియుగానికే : ప్రత్తిపాటి



**– 5 కోట్ల ప్రజల్ని ఐదేళ్లలో మరణం అంచులవరకు తీసుకెళ్లిన అసుర పాలన జగన్ ది.**

**– మరోసారి అధికారమిస్తే 30 ఏళ్లు ముందుకు కాదు – నేరుగా రాతియుగానికే.**

చిలకలూరిపేట డిసెంబర్ – 22 (లక్ష్యం న్యూస్ ):– జగన్ మళ్లీ వస్తే అన్న అలోచన సజ్జలకు చెప్పడానికి ఇంపుగా ఉన్నా రాష్ట్ర ప్రజలకు మాత్రం వెన్నులో నుంచి జలదరింపు, దేశానికి యావగింపుగా ఉంది. అసలు ఆ ఊహే రాష్ట్రప్రజలతో పాటు భారతీయులకే భయం కరంగా ఉంది. కారణం జాతీయ, అంతర్జాతీయ స్థాయికి పాకిన జగన్ నేరచరిత్రే ఆర్థిక విధ్వంసమే. అధికారంలో ఉన్నప్పుడు అనుక వాలంగా సన్నాయినొక్కులు నొక్కిన సజ్జల ఇప్పుడేమో దింపుడు కళ్లం గిమ్మిక్కులు ప్లే చేస్తున్నాడు. 5 ఏళ్లలో 15–20 ఏళ్ల అభివృద్ధి జరిగిందని చెబుతున్న అది ఎక్కడుందో, ఎలా ఉందో ప్రజలకు చెప్పాలి. ఆ అభివృద్ధి వైసీపీశ్రేణులకు తనకు తనకుటుంబానికా అనేది కూడా స్పష్టత ఇవ్వాలి. మరోసారి అధికారమిస్తే 30 ఏళ్లు ముందుకు కాదు నేరుగా రాతి యుగానికేనని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ వాస్తవం సజ్జలకు, వైసీపీనేతలకు ఇంకా అర్థం కాకపోవడం బాధాకరం.ప్రజలపై పన్నుల భారం అవినీతి, దోపిడీల స్వైరవిహారం5 కోట్ల ప్రజల్ని ఐదేళ్లలో మరణం అంచులవరకు తీసుకెళ్లిన అసుర పాలన జగన్ ది. ఒక్క ఛాన్స్ కే అమరావతి అడవిగా మారితే, పోలవరం గోదారి పాలైంది. సంక్షేమం, అభివృద్ధి నేతిబీరలో నెయ్యి చందంగా మారాయి.ప్రజలపై పన్నుల భారం, అవినీతి,దోపిడీల స్వైరవిహారమే మిగిలింది. అత్యాచారాలు.రైతు ఆత్మహత్యల్లో ఏపీది అగ్రస్థానం. పారిశ్రామిక ప్రగతిలో ప్రజలకు మిగిలింది భరించలేని అవమానభారం. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల ప్రగతి సున్నా. రాష్ట్రం ఇమేజ్ డ్యామేజ్ లో మాత్రం దేశానికే మిన్నగా నిలిచిన దౌర్భాగ్యపు పాలన జగన్ ది. హానికారక మద్యం, గంజాయి,మాదకద్రవ్యాలు అంగడి సరుకుగా మారి ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తుంటే జగన్ ఖజానా నిండగా వైసీపీనేతలకు నిత్యం పండుగ. ప్రభుత్వ ప్రైవేట్ భూములు, ఇసుక, గ్రావెల్, క్వార్జ్, సహా రాష్ట్ర ఖనిజసంపద లూఠీ ప్రజల్ని చేశారు, అప్పులు, వడ్డీల చెల్లింపులో మేటిగా నిలిపారు జగన్ అండ్ కో అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# గుంటూరు జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన జితేంద్ర



మంగళగిరి డిసెంబర్ 22 ( లక్ష్యం న్యూస్)గుంటూరు జిల్లా జెకెసి కాలేజీలో నిర్వహించిన 72వ గుంటూరు జిల్లా సీనియర్ బాలుర కబడ్డీ పోటీల్లో గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం పరిధిలోని గుడ్ న్యూస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో 9 తరగతి చదువుతున్న యం. జితేంద్ర జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు.ఎంపికైన జితేంద్ర ఈ నెల 26వ తేదీ నుంచి కర్నూలు జిల్లాలో జరగనున్న కబడ్డీ పోటీల్లో పాల్గొనున్నారు గుంటూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నాడు.ఈ సందర్భంగా గుడ్ న్యూస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ రెవ. ఫాదర్ జె. ఆరోగ్యదాన్, స్కూల్ అడ్మినిస్ట్రేటర్ రెవ. ఫాదర్ సుగంధన్, క్యాంపస్ ఇన్‌చార్జ్ రెవ. ఫాదర్ షాదర్ సెబాస్టియన్, పీడీ కె. అజయ్ కుమార్, పీటీ డి. సురేష్ ఎంపికైన విద్యార్థిని అభినందించి, జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటాలని ఆకాంక్షించారు.

# దోమలపై సమరం– ప్రజారోగ్య రక్షణ

## – నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ.



**చిలకలూరిపేట, డిసెంబర్ – 22 (లక్ష్యం న్యూస్ ):–**

పట్టణంలో ఉన్న పురపాలక సంఘం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కాలువలలో స్తంభించి పోయిన మురుగు నీరు కారణంగా ప్రతి కాలువ దోమలకు నిలయంగా మారి ప్రజలను హింసిస్తూ తీవ్ర అనారోగ్యం పాలవడానికి కారణం అవుతున్నందున తక్షణమే పురపాలకులు స్పందించి దోమలపై సమరం కార్యక్రమాన్ని ప్రారంభించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ డిమాండ్ చేశారు. కాలువల పరిశుభ్రత కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కాలువలలో మురుగునీరు ఎక్కడ నిలువ ఉండకుండా ప్రవహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మురుగు నీటి పారుదల సౌకర్యానికి ఆటంకం కల్పించే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలు జ్వరాలు,జలుబు,దగ్గు వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారితో కిటకిటలాడుతున్నాయని పేద,మధ్యతరగతి ప్రజల అనారోగ్యం కారణంగా తట్టుకోలేని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పేదవాడి ఆరోగ్యానికి భద్రత కల్పించవలసిన పాలకులు తక్షణమే స్పందించి దోమల నిర్మూలనకు చేపట్టవలసిన కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పక్షాలు, వ్యాపార సంఘాలు, ప్రజా సంఘాల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు, సలహాలు, సహకారం తీసుకోవాలని పురపాలకుల కు విజ్ఞప్తి చేశారు.

# ఏబీవీపీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కో- కన్వీనర్ గా తడుకు చందు.




తడుకు చందు కి మరోసారి అందలం. లక్ష్యం న్యూస్( నాయుడుపేట) డిసెంబర్ –22 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు ఈనెల 19, 20, 21, తేదీల్లో ఒంగోలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయుడుపేట వాసి అయిన తణుకు చందు అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్ ఎఫ్ డి కో–కన్వీనర్ గా ఎన్నికైనట్టు ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నూజివీడు శ్రీనివాస్ ప్రకటించడం జరిగింది. వారు గతంలో అనేక విద్యారంగ సమస్యల మీద పోరాటం చేస్తూ గతంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,నాయుడుపేట ఓజిలి పెళ్ళకూరు3 మండలాలకు కన్వీనర్ గా, నాయుడుపేట నగర కార్యదర్శిగా, 2019 ఏబీవీపీ కార్యకర్తగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన చేసిన కార్యక్రమాలను గుర్తించి నేడు రాష్ట్రం ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించారు. అనంతరం నాయుడుపేట ఏబీవీపీ కార్యకర్తలు మరియు తిరుపతి జిల్లా కార్యకర్తలు నాయుడుపేట వ్యక్తులు హర్షం వ్యక్తం చేశారు వారు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిద్ధవటంఒంటిమిట్ట మండలాలు

# కడప జిల్లా లోనే కొనసాగాలనే డిమాండ్

**"కలెక్టర్‌కు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి చొరవతో వినతిపత్రం అందజేత**

**కడప డిసెంబర్,22 (లక్ష్యం న్యూస్):**సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే,కొనసాగించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమంలో భాగంగా నిర్వహించిన భారీ ర్యాలీకి సంఘీభావం తెలిపిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి సోమవారం స్థానిక నాయకులు జేఏసీ ప్రతినిధులు మరియు ప్రజలతో కలిసి కడప జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూసిద్ధవటంఒంటిమిట్ట మండలాలు భౌగోళికంగా పరిపాలనా పరంగా కడప జిల్లాతోనే అనుసంధానమై ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ మండలాలను ఇతర



జిల్లాల్లోకి మార్చడం వల్ల ప్రజలకు అనవసర ఇబ్బందులు ఎదురవుతాయని, దైనందిన అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.ప్రజల ఆకాంక్షలు వాస్తవ పరిస్థితులు పరిపాలనా సౌలభ్యాలను గౌరవిస్తూ ఈ మండలాలు కడప జిల్లాలోనే కొనసాగించేలా ప్రభుత్వం



స్థాయిలో సానుకూల నిర్ణయం రావాల్సిన అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల న్యాయమైన డిమాండ్‌కు న్యాయం జరిగే వరకు పార్టీ తరఫున అవసరమైన ప్రాతినిత్యం కొనసాగిస్తామని శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాజ్యాధికార పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గా అనుమోలు విజయకుమార్ గౌడ్

## నియామక పత్రాన్ని అందజేస్తున్న రాజ్యాధికార పార్టీ జాతీయ అధ్యక్షులు వి.జి.ఆర్.నారగోని





మంగళగిరి డిసెంబర్ 22 ( లక్ష్యం న్యూస్)

రాజకీయ న్యాయాన్ని అన్ని వర్గాలకు అన్ని కులాలకు వర్తింప చేయాలి: వి.జి.ఆర్.నారాగోనిరాజ్యాధికార పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షునిగా అనుమోలు విజయకుమార్ గౌడ్ ని నియమించటం జరిగింది. సోమవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్ లోరాజ్యాధికార పార్టీ జాతీయ అధ్యక్షులు వి.జి.ఆర్.నారగోని నియామక పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా రాజ్యాధికార పార్టీ జాతీయ అధ్యక్షులు వి.జి.ఆర్.నారగోని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బాబా సాహెబ్ అంబేద్కర్, కాన్షీరాం ఆశయాలకు అనుగుణంగా బహుజనుల రాజ్యాధికార పాలనకు ఉద్యమించటానికి అంగీకరించినందున పార్టీ ఆశయాలను లక్ష్యాల సాదనకు కృషి చేస్తానని అంగీకరించినందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించటం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా అనుమోలు విజయకుమార్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు గా ఈర్ల వెంకటేశ్వర్లు ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీనివాస రావు బద్దేల ప్రకటించడం జరిగిందని అన్నారు. జాతీయ ఉపాధ్యాక్షులుగా వీరంకి అయ్యన బాబు ని ప్రకటించడం జరిగిందని. అదే విధంగా యువజన సంఘం అధ్యక్షులుగా సతీష్ కుమార్ ప్రకటించడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేవలం కొన్ని కులాలు కొన్ని వర్గాలు మాత్రమే రాజ్యాధికారంలో భాగసామ్యాన్ని పొందుతున్నాయని మిగిలిన అసంఖ్యాకంగా ఉన్నటువంటి బి.సి. కులాలలకు ఇతరు కులాలకు రాజ్యాధికాంలో భాగస్వామ్యం లేకుండా పోతుందని అన్నారు. ప్రజాస్వామ్యం అంటే అన్ని కులాలకు అన్ని వర్గాలకు రాజకీయ ప్రాతినిత్యం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యంగా చెప్పబడుతుందని కాని ఈ రాష్ట్రంలో రెండు మూడు వర్గాలు రెండు మూడు కులాలు మాత్రమే ప్రభుత్వం కార్యకాలపాలను చట్టాల నిర్మాణాన్ని చేపడుతున్నాయని మిగిలిన కులాలు నామ మాత్రంగా ప్రేక్షకులుగా రాజకీయ బానిసలుగా కొనసాగుతున్నాయని నారగోని విమర్శించారు.రాజకీయ న్యాయాన్ని అన్ని వర్గాలకు అన్ని కులాలకు విస్తరింప చేయాలసిన సమయం ఆసన్నమయిదని అన్నారు. రాజకీయ బానిసత్వంలో స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు గడిచినప్పటికి అసంఖ్యాకంగా ఉన్న కులాలు ఈనాటికి యం.యల్.ఎ. గా యం.పి.లు గా జెడ్.పి.టి.సి. సభ్యులుగా గెలవలేని పరిస్థితుల్లో కొనసాగతున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని వి.జి.ఆర్. నారగోని విమర్శించారు. త్వరలోనే రాజకీయ ప్రజాస్వామ్యాన్ని విస్తరింప చేయడానికి పొలిటికల్ జస్టిస్ ను కల్పించడానికి ఇతరు వార్గాలతో పార్టీలతో సంస్థలతో కలిపి ప్రజాస్వామ్య విస్తరన ఉద్యమాన్ని రాజకీయ న్యాయాన్ని సాధించడానికి ఒక ఉద్యమ కార్యక్రమాన్ని జనవరి 24 వ తేదీన కర్పూరి ఠాగూర్ జయంతి సందర్భంగా గుంటూరులో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అన్ని జిల్లాలో ఈ చైతన్య యాత్రల ద్వారా యావత్తు బి.సి.సమాజాన్ని బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేయడం ద్వారా ఒక బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని నారగోని తెలియజేశారు.విలేకరుల సమావేశంలో నాయకులు ఆయన్న, లుక్కా వెంకటేశ్వరరావు, గద్ది శ్రీనివాసల నాయుడు, బోయినపల్లి శ్రీదేవి, బొడ్డు జయచంద్ర, రాయల్ తిరుమల రావు, హనుమోలు విజయ్ కుమార్, ఏ పూర్ణచంద్రరావు, జయబాబు, పి.దేవి,మురళి, ఉప్పు రాంబాబు, వేల్పూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం అన్యాయం

**– 20 ఏళ్లుగా కోట్లాది కుటుంబాలకు భరోసా ఇచ్చిన ఉపాధి హామీ పథకానికి నిధుల కోత కేంద్ర నిర్ణయంపై ఆగ్రహం**

మంగళగిరి డిసెంబర్ 22 ( లక్ష్యం న్యూస్)ఉపాధి హామీ చట్టం నిలిచిపోతే గ్రామీణ భారతమే సంక్షోభంలో పడుతుందిసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్యగ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గత 20 ఏళ్లుగా వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు ఉపాధి పొందుతున్నారని, ఈ పథకం వారికి చట్టబద్ధమైన హక్కుగా కొనసాగుతోందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తెలిపారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని మహాత్మా గాంధీ చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి సిపిఐ పట్టణ కార్యదర్శి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రజల ఉపాధి హక్కును కాపాడే ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం కొత్త పేర్లు పెట్టడం, సవరణల పేరుతో చట్టాన్ని నిర్వీర్యం చేయడం దారుణమని ఆయన విమర్శించారు. విబిజి రామ్ అనే పేరుతో రామనామ స్మరణ చేస్తూ పథకాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఆ జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలు వ్యవసాయ కూలీలు నిరుద్యోగులకు భరోసాగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కావాలనే నిధులు తగ్గిస్తుందని ఆయన ఆరోపించారు. పేరు మార్పుల ద్వారా ప్రజల దృష్టిని మళ్లించి అసలు సమస్యను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై మోపాలని నిర్ణయించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.ఇది అమలులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఈ పథకాన్ని కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల కోట్లాది గ్రామీణ పేదలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, మొత్తంగా గ్రామీణ ఉపాధి హామీ పథకమే నిలిచిపోయే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. గ్రామీణ కార్మికుల జీవనాధారమైన ఈ చట్టాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని తిరుపతయ్య డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి మతపరమైన భావాలను రెచ్చగొట్టే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సామాజిక భావాలను దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు. దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ పేరు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిందని అలాంటి పేరును తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం గ్రామీణ ప్రజల జీవన




హక్కులను హరించడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం కాకుండా పథకాన్ని మరింత బలోపేతం చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రజా వ్యతిరేక మతోన్మాద నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని జాన్ బాబు స్పష్టం చేశారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వర రావు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నీరుగా దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన విమర్శించారు. తక్షణమే ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించి పని దినాలను పెంచాలని పెండింగ్లో ఉన్న కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ పట్టణంలోని వార్డు శాఖ కార్యదర్శులు చిన్ని సత్యనారాయణ, ఆకురాతి శ్రీనివాసరావు, చేబ్రోలు రంగా, గండికోట దుర్గారావు, సిపిఐ నాయకులు ఎస్కే సుభాని, నందం చిన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, వర్కర్లు, తులసి రాయుడు, నరసయ్య, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం అన్యాయం20 ఏళ్లుగా కోట్లాది కుటుంబాలకు భరోసా ఇచ్చిన ఉపాధి హామీ పథకానికి నిధుల కోత కేంద్ర నిర్ణయంపై ఆగ్రహంమంగళగిరి డిసెంబర్ 22 ( లక్ష్యం న్యూస్)ఉపాధి హామీ చట్టం నిలిచిపోతే గ్రామీణ భారతమే సంక్షోభంలో పడుతుందిసిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్యగ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గత 20 ఏళ్లుగా వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు ఉపాధి పొందుతున్నారని, ఈ పథకం వారికి చట్టబద్ధమైన హక్కుగా కొనసాగుతోందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తెలిపారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని మహాత్మా గాంధీ చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి సిపిఐ పట్టణ కార్యదర్శి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రజల ఉపాధి హక్కును కాపాడే ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం కొత్త పేర్లు పెట్టడం, సవరణల పేరుతో చట్టాన్ని నిర్వీర్యం చేయడం దారుణమని ఆయన విమర్శించారు. విబిజి రామ్ అనే పేరుతో రామనామ స్మరణ చేస్తూ పథకాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఆ జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలు వ్యవసాయ కూలీలు నిరుద్యోగులకు భరోసాగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కావాలనే నిధులు తగ్గిస్తుందని ఆయన ఆరోపించారు. పేరు మార్పుల ద్వారా ప్రజల దృష్టిని మళ్లించి అసలు సమస్యను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలపై మోపాలని నిర్ణయించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.ఇది అమలులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఈ పథకాన్ని కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల కోట్లాది గ్రామీణ పేదలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, మొత్తంగా గ్రామీణ ఉపాధి హామీ పథకమే నిలిచిపోయే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. గ్రామీణ కార్మికుల జీవనాధారమైన ఈ చట్టాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని తిరుపతయ్య డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి మతపరమైన భావాలను రెచ్చగొట్టే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సామాజిక భావాలను దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు. దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ పేరు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిందని అలాంటి పేరును తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం గ్రామీణ ప్రజల జీవన హక్కులను హరించడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం కాకుండా పథకాన్ని మరింత బలోపేతం చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రజా వ్యతిరేక మతోన్మాద నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని జాన్ బాబు స్పష్టం చేశారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వర రావు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నీరుగా దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన విమర్శించారు. తక్షణమే ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించి పని దినాలను పెంచాలని పెండింగ్లో ఉన్న కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ పట్టణంలోని వార్డు శాఖ కార్యదర్శులు చిన్ని సత్యనారాయణ, ఆకురాతి శ్రీనివాసరావు, చేబ్రోలు రంగా, గండికోట దుర్గారావు, సిపిఐ నాయకులు ఎస్కే సుభాని, నందం చిన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, వర్కర్లు, తులసి రాయుడు, నరసయ్య, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



చల్లపల్లి డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్:మ్యాథమెటిక్స్ ల్యాబ్ ప్రారంభించిన కృష్ణాజిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ జీవీ ఆంజనేయులులిచల్లపల్లి: స్థానిక శ్రీ విజయ అకాడమీలో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాథమెటిక్స్ ల్యాబ్ ను కృష్ణాజిల్లా లయన్స్ గవర్నర్ లయన్ వి.వి.పి.ఎస్ ఆంజనేయులు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు మాట్లాడుతూ గణితం మానవ జీవితంలో ఒక భాగం అన్నారు. విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించి గణిత శాస్త్రంలో విద్యార్థులను నిష్ణాతులను చేయడానికి ఈ ల్యాబ్ తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఉపసర్పంచ్ మమ్మనేని నాని, లయన్స్ క్లబ్ సభ్యులు పాఠశాల ప్రిన్సిపాల్ నాగళ్ళ భీమారావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# రాయచోటి వద్దు కడపే ముద్దు

## టీడీపీ నాయుకురాలు కోటిపాటి సుబ్బమ్మ

**కడప డిసెంబర్,22 (లక్ష్యం న్యూస్):** రాయచోటి వద్దు..కడప ముద్దు, కడపజిల్లాలో ఉన్న ఒంటిమిట్ట, సిద్ధ వటం మండలాలను జిల్లా పున ర్వ్యవస్థీకరణ లో భాగంగా అన్నమయ్య జిల్లాలో కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం పట్ల ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిర్ణ యాన్ని వ్యతిరేకిస్తూ నిరవధిక నిరాహారదీక్షలు చేసిన ప్రజలు మరో అడుగు ముందుకేస్తూ జిల్లా కేంద్రమైన కడవ కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఆ మండ లాల నుంచి తరలివచ్చి నగరంలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా తరలివచ్చి రాయచోటి వద్ద కడప ముద్దు అని నినదించారు. కలెక్టరేట్ ఎదుట బైటాయించి ఏ వాంట్ జస్టిస్.. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్రకార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, ఒంటిమిట్ట సిద్దవటం మండల టీడీపీ నాయుకురాలు కోటిపాటి సుబ్బమ్మ మాట్లాడుతూ చారిత్రాత్మక నేపథ్యం కలిగిన ఈ రెండు మండలాలలో బడుగు, బలహీన వర్గాలు, సన్నచిన్న కారు రైతుల, చేనేత కార్మికుల ఎక్కువుగా జీవిస్తున్నారని, ఈరెండు. మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం చేస్తే విద్య, ఉద్యోగ, ఉపాధి పరంగా ఎంతో నష్టపోతారన్నారు. "కు కూతవేటు దూరంలో ఉన్న కడప ప్రధాన కేంద్రం ప్రజలకు న ఎంతో అనువుగా ఉందన్నారు. అలాంటిది అన్నమయ్య జిల్లాలో విలీనం చేస్తే సిద్ధవటం నుంచి 90కి.మీ, ఒంటిమిట్ట నుంచి 80కిమీ. జిల్లా కేంద్రానికిఅనేక వ్యయ ప్రయాసా లకోర్చి వెళ్ళాల్సి ఉంటోందన్నారు. తక్షణం విలీన ప్రక్రియను అసేసి యథావిదిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ పోటీలు

**- లీగ్-4తో నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో పండగ వాతావరణం**
**- రెండవ రోజు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు ఎనిమిది జట్టు ల మధ్య నాలుగు మ్యాచ్‌లు**
**- ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి రూ మూడు వేల నగదు బహుమతి**

**మంగళగిరి డిసెంబర్ 22 ( లక్ష్యం న్యూస్)**

రాష్ట ఐటీ, విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న ప్రీమియర్ లీగ్-4 పోటీలు రెండో రోజు ఉత్సా హంగా జరిగాయి. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు ఎనిమిది జట్ల మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగాయి.అంబేద్కర్ లెవెన్స్ ఈమని వర్సెస్ పీసీ లయన్స్ కాజ మధ్య జరిగిన మ్యాచ్‌లో పీసీ లయన్స్ కాజ జట్టు గెలుపొందింది. లెవెన్ తండర్స్ వర్సెస్ సాయి సీసీ లెవెన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో లెవెన్ తండర్స్, కొత్తపేట సూపర్ కింగ్స్ జట్ల గల్లీ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కొత్తపేట సూపర్ కింగ్స్, పవన్ సీసీ వర్సెస్ హనుమాన్ యూత్ మధ్య జరిగిన మ్యాచ్‌లో పవన్ సీసీ జట్టు విజయం సాధించాయి. అన్ని మ్యాచ్‌లకు సామాజిక మాధ్యమాల ద్వారా స్కోర్ వివరాలను ఎప్పటికప్పుడు లైవ్‌లో అందిస్తున్నారు. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.మూడు వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. రెండవ రోజు జరిగిన ఈ టోర్నమెంట్ లో మైనారిటీ సెల్ నాయకులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు,టీడీపీ నాయకులు,తెలుగు యువత నాయకులు క్రికెట్ పోటీలను పర్యవేక్షించారు.ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్‌స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందించడం జరుగుతుంది.




## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహణ

**మాచర్ల: డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్**

మాచర్ల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బ్రాంచ్ లో సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 22 న జాతీయ గణిత దినోత్సవంగా నిర్వహించనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్, రంగోలి, స్పీడ్ మ్యాథ్స్, ఫన్ మ్యాథ్స్ గేమ్స్, మ్యాథ్స్ ప్రాజెక్టుల వంటి వివిధ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలైన విద్యార్థులకు మెమొంటోలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హరిణి గారు మాట్లాడుతూ, గణితం మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఆధునిక సాంకేతికతకు గణితం పునాదిగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తు అభివృద్ధికి గణిత విజ్ఞానం ఎంతో అవసరమని పేర్కొన్నారు.డీన్ అనిల్‌కుమార్ గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్, శకుంతలాదేవి వంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిణి గారు, డీన్ అనిల్‌కుమార్ , సి. రిచర్డ్ శివ , కోఆర్డినేటర్ శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తుబాడు సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.



నాదెండ్ల,డిసెంబర్ - 22 (లక్ష్యం న్యూస్ ):- తుబాడు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. ముందుగా క్రిస్మస్ కేక్ ను కటింగ్ చేసి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వమే సూపర్-6 సహా , పలు పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థం వీడి, సమాజహితం, రాష్ట్రక్షేమం కోరుకోవాలని, అదే ఏసుక్రీస్తు మనకు చూపిన సన్మార్గమని ప్రత్తిపాటి హితవుపలికారు. వ్యక్తిగత విద్వేషాలు, వైషమ్యాలు, పరనిందల్ని ప్రభువు మెచ్చడన్నారు. క్రీస్తుబోధనలు ఆచరణలో పాటిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆ కరుణామయునికి ఇచ్చే గొప్పకానుకని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, డీఎం హరిగోపాల్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గ్రామ నాయకులు గాదె రాయపు రెడ్డి, దగ్గుమల్లి వెంకటేశ్వర్లు, షేక్ యాసిన్, రాజు, వాసుమల్ల మారియ కుమారు, వెంకయ్య గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పీజీరఆర్ ఎస్) ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



కడప బ్యూరో డిసెంబర్, 22 (లక్ష్యం న్యూస్): కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 127 ఫిర్యాదులు పీజీఆర్ ఎస్. కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ గారు, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎస్.పి పేర్కొన్న ముఖ్య అంశాలు పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం.ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం.ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్ మహిళా పి.ఎస్ డి.ఎస్.పి శ్రీ బాలస్వామి రెడ్డి మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నరు.

## ఇళ్లు పీకి వేయకపోతే కూల్చేస్తా

**( తహసీల్దార్ బెదిరించినట్లుగిరిజన యానాదుల ఆరోపణ )**



తెనాలి డిసెంబరు 22( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )స్థానిక మల్లెపాడు శివారు, పరిమి డొంక వెంట గత 30 ఏళ్లకు పైగా కూలీ,నాలీ చేసుకుని జీవిస్తున్న తమ ఇళ్లను పొక్లెయినర్లతో కూల్చి వేస్తానని,తెనాలి తహసీల్దార్ కె. వి. గోపాలకృష్ణ తమను బెదిరించారని, గిరిజన యానాది మహిళలు వెంకటేశ్వరమ్మ, పొట్లూరి రమణ సోమవారం విలేకరుల ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. పెదరావూరు జగనన్న 2 కాలనీలో తమకు సెంటు స్థలం ఇచ్చారని, అందిన కాడికి అప్పులు చేసి, ఇంటి నిర్మాణం చేసుకుంటున్నామని, ఇళ్లు ఇంకా పూర్తి కాలేదని, అవి పూర్తయ్యాక వెళతామని, ప్రాదేయపడి అడుగుతున్నా, తమ గోడు వినకుండా, ఖాళీ చేయకపోతే తాము కట్టుకుంటున్న ఇళ్లను వేరే వాళ్లకు కేటాయిస్తామని, తమను హీనా తిహీనంగా మాట్లాడారని, వారు కంటనీరు పెట్టుకున్నారు. తమకు ఇచ్చిన స్థలాల వద్ద రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేవన్నారు. రోడ్ల వెంట ఉన్న తమ ఇళ్లకు సమీపంలోని పొలాల రైతులు తమను ఖాళీ చేయమని, నిత్యం వేధిస్తున్నారని, వారు చెప్పినట్టుగా తమపై దౌర్జన్యం ప్రదర్శిస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తికాని తమ ఇళ్ళను, కార్యాలయ సిబ్బందితో ఫోటోలు తీయించి, తమపై దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, తక్కువ కులం వారిమి అని, అలుసుగా తీసుకున్న తాసిల్దార్ వైఖరి పై ఉన్నతాధికారులు విచారణ జరిపి, తగు చర్యల ద్వారా తమకు న్యాయం చేయాలని, వారు కోరుతున్నారు.తాహసీల్దార్ కె.వి. గోపాలకృష్ణ వివరణలిలిలి బాధితులు చెబుతున్న ఆరోపణలపై తెనాలి తహసీల్దార్ కె.వి. గోపాలకృష్ణను వివరణ కోరగా, తాను వాళ్ళ ఇళ్లు కూల్చి వేస్తాను, అని అనలేదని, ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో వాళ్ళు ఇళ్లు కట్టుకొని అద్దెలకు ఇచ్చి, ఇక్కడ ఉంటున్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని, దీనిపై విచారించాల్సిందిగా, విఆర్ఓ కి ఆదేశాలు జారీ చేశామని, అన్నారు.తాను పేదల పాలిట పక్షపాతినని, పేదలకు అన్యాయం జరిగితే తాను ఊరుకోనని, పేదలకు సహాయం చేస్తామనే ముసుగులో ఎవరైనా వారిని దోచుకున్నా, ప్రయత్నించినా, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటానని, ఆయన వివరణ ఇచ్చారు.

## మాచర్లలో పీజీఆర్ఎస్ కార్యక్రమం

### ద్వారా ప్రజా సమస్యల స్వీకరణ




**మాచర్ల: డిసెంబర్ 22 లక్షల న్యూస్** మాచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తహసీల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాచర్ల పట్టణం అలాగే మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి వారి సమస్యలను వినతిపత్రాల రూపంలో స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తును వెంటనే రిజిస్ట్రేషన్ చేసి, సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం అందిస్తామని తహసీల్దార్ కిరణ్‌కుమార్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్‌కుమార్, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

## మాచర్ల మండల సర్వేయర్ గా

### శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ




**మాచర్ల: డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్** మాచర్ల మండల సర్వేయర్‌గా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం తహసీల్దార్ కిరణ్‌కుమార్ చేతుల మీదుగా ఆయన సర్వేయర్‌గా బాధ్యతలను అధికారికంగా చేపట్టారు.గతంలో మాచర్ల మండల సర్వేయర్‌గా విధులు నిర్వహించిన సల్మాన్‌రాజ్ సాధారణ బదిలీల్లో భాగంగా అచ్చంపేట కు బదిలీ అయ్యారు. అచ్చంపేట మండల సర్వేయర్‌గా పనిచేసిన శ్రీనివాసరావును మాచర్ల మండలానికి నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ అనిల్‌కుమార్, వీఆర్ఓ నాగేశ్వరరావు కలిసి నూతన సర్వేయర్ శ్రీనివాసరావును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## నేడు జయవరం లో అంబేద్కర్,

### జగజీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ



టంగుటూరు డిసెంబర్ 22 లక్ష్యం న్యూస్‌మండల మండల పరిధిలోని జయవరం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు జరగనున్న అంబేద్కర్, బాబూ జగజీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణకు ఎం ఆర్ పి ఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆవిష్కరించనున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. భారత దేశ, పీడితవర్గాల సమగ్రాభివృద్ధి కి చివరి శ్వాస వరకు శ్రమించిన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కు ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలు, పీడిత వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలని ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి జిల్లా ఇంచార్జి సొట్ట నరేంద్ర బాబు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ, ఎం ఎస్ పి జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్ మాదిగ లు పిలుపునిచ్చారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

# ఔను...వాళ్లిద్దరూ కలిసిపోయారా...

కడప, డిసెంబర్ 22, (లక్ష్యం న్యూస్)

ఆస్తులు, ఇంకా అనేక రకాల వివాదాలతో కొంతకాలంగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటున్నది. రాజకీయంగా షర్మిల జగన్మోహన్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా వింగ్ కూడా షర్మిల మీద రాయడానికి వీలు లేని భాషలో ఆరోపణలు చేస్తున్నారు.జగన్, షర్మిల మధ్య ఆస్తుల వివాదాలు కొనసాగుతున్నాయి.. ఇప్పటికే షర్మిల అనేక సందర్భాలలో జగన్మోహన్ రెడ్డికి నోటీసులు పంపించారు. జగన్ కూడా అదే పని చేశారు. షర్మిల తనయుడి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరైన జగన్.. పెళ్లికి మాత్రం వెళ్ళలేదు. దీంతో వారిద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగిపోయాయి. రెండు మూడు సంవత్సరాలుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం అసలైన వైఎస్సార్ అభిమానులను బాధపెడుతోంది. తప్పు ఎవరిది, కారణం ఏమిటి అన్నది వేరే విషయం అయినా, ఒకప్పుడు కలిసి రాజకీయంగా ప్రయాణించిన అన్నా చెల్లెళ్లు ఇలా విడివిడిగా ఉండటం వారికి నచ్చడం లేదు. ఎప్పటికైనా ఈ కుటుంబం మళ్లీ ఒక్కటవ్వాలని, పరస్పర విభేదాలు పక్కన పెట్టాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు.సాధారణంగా "నీటి కంటే రక్తం చిక్కన" అనే మాట రాజకీయాల్లో కూడా చాలాసార్లు నిజమైంది. గతంలో తీవ్రంగా విభేదించిన రాజకీయ నేతలు, కుటుంబ సభ్యులు కాలక్రమంలో మళ్లీ కలిసిన సందర్భాలు ఉన్నాయి. ఆ కోణంలో చూస్తే జగన్, షర్మిల కూడా భవిష్యత్తులో కలిసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అది ఎప్పుడు జరుగుతుందన్నది మాత్రం ఎవరూ స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. ఇద్దరూ తమ తమ అభిప్రాయాల్లో గట్టి పట్టుదలతో ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో కడప జిల్లాకు చెందిన వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయన మాట్లాడుతూ జగన్‌కు తన చెల్లెలంటే ప్రత్యేక అభిమానం ఉందని, కుటుంబాన్ని ఎప్పుడూ గొప్పగా భావించే వ్యక్తి అని తెలిపారు. తాను జగన్‌ను దగ్గరగా చూశానని, ఆయన ఎప్పుడూ కావాలని తప్పులు చేసే మనిషి కాదని అన్నారు. తన అనుభవం ప్రకారం జగన్ ఇతరులకు మేలు చేయాలనే ఆలోచనతోనే పనిచేస్తారని వ్యాఖ్యానించారు. అందుకే అన్నా చెల్లెళ్లు మళ్లీ కలిసే అవకాశాన్ని కొట్టిపారేయలేమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా షర్మిల ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆమె ప్రధానంగా అధికార కూటమిపైనే విమర్శలు చేస్తూ వస్తున్నారు. జగన్ గురించి కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి కానీ ఆమె బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం లేదు. ఒక రాజకీయ పార్టీ నేతగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడం సహజమేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. గతంలో వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల ఇప్పుడు వైఖరిలో మార్పు చూపుతున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తంగా చూస్తే, జగన్?షర్మిల మళ్లీ కలవాలని కోరుకునే భావన రాజకీయాల్లోనూ, ప్రజల్లోనూ ఉంది. అలాంటి పరిణామం జరిగితే అది సానుకూల మార్పుగా భావిస్తారు. ఇది సాధ్యమవుతుందా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి. కానీ ఈ అంశం చర్చలో ఉండటం మాత్రం ఆ కుటుంబంపై ఉన్న అభిమానం ఎంత బలంగా ఉందో చెప్పే సంకేతంగా కనిపిస్తోంది.వీరిద్దరి మధ్య ఆగాదాన్ని పూడ్చడానికి చాలామంది ప్రయత్నాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. అయితే ఇప్పుడు షర్మిల, జగన్ కలిసిపోయారని కొంతమంది రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డి జన్మదినం.. ఈ సందర్భంగా సోదరి షర్మిల సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో రాజకీయ విశ్లేషకులు వారిద్దరు కలిసిపోయారని ప్రచారం చేస్తున్నారు. జగన్ పుట్టినరోజు కాబట్టి.. పైగా మాజీ ముఖ్యమంత్రి కాబట్టి షర్మిల సోషల్ మీడియా వేదిక శు భాకాంక్షలు తెలియజేశారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. వారిద్దరూ కలిసి పోలేదని.. సోదరుడు కాబట్టి.. అందులోనూ అతడి జన్మదినం కాబట్టి షర్మిల శు భాకాంక్షలు తెలియజేశారని వారు గుర్తు చేస్తున్నారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా సోషల్ మీడియా వేదికగా జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని.. ప్రజాసేవలో నిమగ్నమై ఉండాలని సోషల్ మీడియా వేదికగా పవన్ కళ్యాణ్ కోరారు.. పవన్ కళ్యాణ్, షర్మిల చేసిన ట్వీట్లు ప్రస్తుతం ఏపీ రాజకీయాలలో సంచలనంగా మారాయి.మరోవైపు వైసీపీ నాయకులు ఏపీవ్యాప్తంగా జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రక్తదానాలు.. రోగులకు ఆహారం పంపిణీ.. దుస్తుల అందజేత వంటి కార్యక్రమాలను చేస్తున్నారు.. ప్రపంచ దేశాలలో ఉన్న వైసిపి నాయకులు కూడా జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. షర్మిల, పవన్ మాత్రమే కాకుండా.. ఇంకా చాలామంది రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇక యోగి ట్రీట్మెంటే సొల్యూషనా..

విజయవాడ, డిసెంబర్ 22, (లక్ష్యం న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అయితే, అధికారం కోల్పోయిన వైసీపీ మాత్రం ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రభుత్వంపై నిత్యం విమర్శలు గుప్పిస్తూనే ఉంది. ఈ క్రమంలో కూటమి నేతలు ఇస్తున్న కౌంటర్ల తీరు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో సాధారణంగా సంయమనం పాటిస్తుంటారు. కానీ, గత ప్రభుత్వ హయాంలో ఎదురైన చేదు అనుభవాల నేపథ్యంలో ఆయన కూడా ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. "తోక కత్తిరిస్తా", "గుండెల్లో నిద్రపోతా" వంటి డైలాగులు కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నప్పటికీ, విశ్లేషకుల దృష్టిలో ఇవి కేవలం మాటలకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం ఉంది.తాజాగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు మరింత దుమారం రేపాయి. "యూపీలో యోగి ఆదిత్యనాథ్ తరహా ట్రీట్‌మెంట్ ఇస్తాం", "కాళ్లు, చేతులు విరగ్గొడతాం" అని ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. అయితే, సోషల్ మీడియాలో నెటిజన్లు దీనిపై సెటైర్లు వేస్తున్నారు. "చట్టాన్ని అమలు చేసే అధికారం మీ చేతుల్లోనే ఉన్నప్పుడు, వార్నింగ్‌లు ఇవ్వడం ఎందుకు? నేరుగా చర్యలు తీసుకోవచ్చు కదా?" అనేది మెజారిటీ ప్రజల ప్రశ్న.ప్రభుత్వ పెద్దల తీరుపై ప్రజల్లో ప్రధానంగా కొన్ని రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఏదైనా చర్య తీసుకుంటే అది రాజకీయ కక్షసాధింపుగా ముద్ర పడుతుందనే భయం ప్రభుత్వంలో ఉందా? చట్టపరంగా పక్కా ఆధారాలు సేకరించడంలో జాప్యం జరుగుతోందా? అనే అనుమానం ఉంది. అదే సమయంలో వైసీపీ నేతలతో కూటమిలోని కొందరు కీలక నేతలు కుమ్మక్కు అయ్యారనే ఆరోపణలు సామాన్య ప్రజల్లో బలపడుతున్నాయి. అందుకే ఎంత రెచ్చగొట్టినా గట్టి చర్యలు తీసుకోవడం లేదని కొందరు విమర్శిస్తున్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, కక్షసాధింపు రాజకీయాలకు వెళ్తే పెట్టుబడులు రావేమోనన్న భావనతో చంద్రబాబు ఆచితూచి అడుగులు వేస్తున్నారా? అనే కోణం కూడా ఉంది.ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజం. కానీ, అసత్య ఆరోపణలు, వ్యక్తిత్వ హననం జరుగుతున్నప్పుడు ప్రభుత్వం తన దగ్గర ఉన్న చట్టపరమైన ఆయుధాలను వాడాల్సి ఉంటుంది. వ్యవస్థలను గాడిలో పెట్టడం అంటే కేవలం పాత పథకాల పేర్లు మార్చడం కాదు, తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టడం కూడా. "అధికారంలో ఉన్న వారు ప్రతిపక్షంలా మాట్లాడకూడదు. చట్టం తన పని తాను చేసుకుపోయేలా ఆదేశాలు ఇవ్వాలి. పదే పదే హెచ్చరికలు జారీ చేయడం వల్ల ప్రభుత్వ బలహీనత బయటపడుతుంది తప్ప, భయం పుట్టదు." అనేది రాజకీయ విశ్లేషకులు చెప్తున్న మాట.కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం చాలా పెద్దది. వైసీపీ నేతల విమర్శలకు సమాధానం మాటలతో కాకుండా, పారదర్శకమైన విచారణలు, చట్టబద్ధమైన చర్యల ద్వారా చెబితేనే ప్రభుత్వానికి మైలేజ్ పెరుగుతుంది. పవన్ కళ్యాణ్ అన్నట్లు 'యోగి ట్రీట్‌మెంట్' అంటే అది శారీరక హింస కాదు.. నేరం చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరనే భయం కల్పించడం. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు 'యాక్షన్ మోడ్'లోకి వెళ్తుందో వేచి చూడాలి.

## ఇమ్మాన్యుయేల్ కు బిగ్ బాస్ నుంచి 33 లక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 22, (లక్ష్యం న్యూస్)

బిగ్ బాస్ సీజన్ 9.. నరాలు తెగే ఉత్కంఠ మధ్య కళ్యాణ్ పడాలను విజేతగా ప్రకటించారు నాగార్జున. అయితే ఈ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ లో ఆడియన్స్ సైతం అవాక్కయ్యేలా ఊహించినది జరిగింది అంటే అది ఇమ్మాన్యుయేల్ ఎలిమినేషన్ మాత్రమే. నిజానికి ఓటింగ్ ప్రకారం ఇమ్మూ టాప్ 3లో బయటకు రావాల్సింది. కానీ ఎవరూ ఊహించని విధంగా టాప్ 4లో బయటకు వచ్చేశాడు. దీంతో అందరూ షాకయ్యారు. మరోవైపు ఇమ్మూ అన్ ఫెయిర్ ఎలిమినేషన్ అంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు ఆడియన్స్. కమెడియన్ గా హౌస్ లోకి అడుగుపెట్టిన ఇమ్మూ.. కమెడియన్ అంటే కేవలం కామెడీ చేయడమే కాదని.. టాస్కులలోనూ దుమ్మురేపాడు. సీజన్ మొత్తంలో అత్యధిక టాస్కులు గెలిచిన వ్యక్తి సైతం ఇమ్మూనే. అలాగే హౌస్ లో మూడు సార్లు కెప్టెన్ అయ్యాడు. పది వారాలపాటు నామినేషన్స్ లేకపోయినా.. ఎక్కువగా ఓటింగ్ తెచ్చుకున్నాడు.ఇమ్మూ లేకపోతే ఈ సీజన్ 9 లేదు అనేట్టుగా తన కామెడీతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేశాడు. అలాగే తన ఆట తీరుతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. విన్నర్ కాకపోయినా.. టాప్ 3లో ఉంటాడని అందరూ అనుకున్నారు. కానీ అసలు ఎవరూ అనుకోని విధంగా టాప్ 4లో ఎలిమినేట్ కావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఎలిమినేట్ తర్వాత ఇమ్మూ మాట్లాడుతూ.. బిగ్ బాస్ చాలా నేర్పించిందని.. చాలా వదులుకుని ఇక్కడికి వచ్చాను.. ఎలా ఉన్నా మనిషిలా ఉండాలని బిగ్ బాస్ నేర్పించిందని.. పేరెంట్స్ విలువ తెలిసేలా చేసిందని చెప్పుకొచ్చాడు.ఇదెలా ఉంటే.. ఇప్పుడు ఇమ్మూ బిగ్ బాస్ రెమ్యునరేషన్ గురించి నెట్టింట టాక్ నడుస్తుంది. ఇమ్మూకు రోజుకు రూ.35 వేల రెమ్యునరేషన్ ఇచ్చినట్లు సమాచారం. అంటే.. వారానికి రూ.2.25 లక్షలు తీసుకున్నారని.. మొత్తం 15 వారాలకు గానూ ఏకంగా రూ.33 లక్షల 75 వేల పారితోషికం తీసుకున్నట్లు సమాచారం. విన్నర్ కావాల్సిన ఇమ్మూ.. చివరకు టాప్ 3లోనూ లేకుండా ఎలిమినేట్ కావడంపై ఆడియన్స్ ఫైర్ అవుతున్నారు. అన్ ఫెయిర్ ఎలిమినేషన్ అంటూ నెట్టింట సీరియస్ అవుతున్నారు.

# రైటర్స్ కథపై ఆసక్తికర చర్చ

## మోడీ తర్వాత ప్రధానిగా చంద్రబాబు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22, (లక్ష్యం న్యూస్)



భారత రాజకీయాల్లో మోడీ తర్వాత ఎవరు? అనే ప్రశ్న ఎప్పుడూ ఆసక్తికరమే. అయితే, ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ ఇటీవల ప్రచురించిన కథనం ఈ చర్చను మరో మలుపు తిప్పింది. 2029 నాటికి ప్రధాని మోడీ వయస్సు 79 ఏళ్లకు చేరుతుందని, ఆ సమయంలో ఆయన క్రియాశీల రాజకీయాల నుండి తప్పుకుంటే వారసులెవరు అనే కోణంలో రాయిటర్స్ ఒక ఆసక్తికర విశ్లేషణను బయటపెట్టింది.రాయిటర్స్ అంచనా ప్రకారం, బిజెపిలో మోడీ తర్వాత అత్యంత శక్తివంతమైన నేతగా ఉన్న అమిత్ షా మొదటి వరుసలో ఉన్నారు. పార్టీ యంత్రాంగంపై ఆయనకున్న పట్టు, వ్యూహకర్తగా ఆయనకున్న గుర్తింపు దీనికి ప్రధాన కారణాలు. ఇక మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ పేరును కూడా రాయిటర్స్ పరిగణనలోకి తీసుకోవడం గమనార్హం. అయితే, క్షేత్రస్థాయిలో అత్యంత ప్రజాదరణ పొందిన, హిందుత్వ బ్రాండ్ అంబాసిడర్ గా పేరుగాంచిన యోగి ఆదిత్యనాథ్ పేరును రాయిటర్స్ విస్మరించడం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో వరుస విజయాలు సాధిస్తూ, మోడీ తర్వాత అంతటి ఫాలోయింగ్ ఉన్న నేతను కాదని ఫడ్నవీస్ పేరును తెరపైకి తేవడం వెనుక రాయిటర్స్ లాజిక్ ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారింది.. ప్రధాని రేసులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పేర్లను ప్రస్తావించడం. ఒకవేళ 2029లో బిజెపికి స్పష్టమైన మెజారిటీ రాకుండా, ఎన్డీయే కూటమిలోని ప్రాంతీయ పార్టీలు బలంగా ఉంటే, అప్పుడు దక్షిణాది నేతగా చంద్రబాబుకు అవకాశం దక్కవచ్చని రాయిటర్స్ అభిప్రాయపడింది. కానీ ఇక్కడ కొన్ని ప్రాథమిక వాస్తవాలను రాయిటర్స్ విస్మరించినట్లు కనిపిస్తోంది. 2029 నాటికి మోడీకి 79 ఏళ్లు వస్తాయని ఆయనను పక్కన పెడితే, చంద్రబాబు కూడా అదే వయస్సులో ఉంటారు. వాస్తవానికి మోడీ కంటే చంద్రబాబు 6 నెలలు పెద్ద. వయస్సు రీత్యా మోడీ తప్పుకుంటే, అంతకంటే పెద్దవారైన చంద్రబాబును బిజెపి అగ్రనాయకత్వం ఎలా అంగీకరిస్తుంది?. జాతీయ రాజకీయాల్లో బిజెపి నేడు అత్యంత శక్తివంతంగా ఉంది. గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్ వంటి హేమాహేమీలను కాదని, ఒక ప్రాంతీయ పార్టీ నేతకు ప్రధాని పీఠాన్ని అప్పగించే పరిస్థితి ప్రస్తుతం కనిపించడం లేదు.చంద్రబాబు కానీ, లోకేశ్ కానీ ఏనాడూ తమకు ప్రధాని కావాలనే ఆకాంక్ష ఉన్నట్లు ఎక్కడా వ్యక్తం చేయలేదు. "నా దృష్టి అంతా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పైనే" అని చంద్రబాబు పలుమార్లు స్పష్టం చేశారు. లోకేశ్ కూడా రాష్ట్ర రాజకీయాల్లోనే తన ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రాజకీయ వర్గాల్లో సాగుతున్న ప్రచారం ప్రకారం.. 2029లో కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తే, చంద్రబాబుకు జాతీయ స్థాయిలో గౌరవప్రదమైన రాష్ట్రపతి లేదా గవర్నర్ వంటి పదవులు దక్కవచ్చని, ఆ సమయంలో రాష్ట్ర బాధ్యతలను లోకేశ్ కు అప్పగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. 'ప్రధాని పదవి' అనేది మాత్రం అతిశయోక్తిగానే తోస్తోంది.అంతర్జాతీయ మీడియా సంస్థలు ఒక్కోసారి క్షేత్రస్థాయి సమీకరణాలను వదిలేసి, కేవలం గణాంకాలు లేదా పాత రాజకీయ ముద్రల ఆధారంగా విశ్లేషణలు చేస్తుంటాయి. రాయిటర్స్ కథనం కూడా ఆ కోవలోకే వస్తుంది. దక్షిణాదిలో టీడీపీకున్న పట్టును గుర్తించిన రాయిటర్స్, దేశ ప్రధాని పదవి విషయంలో మాత్రం భారతీయ రాజకీయాల్లోని 'వయస్సు పరిమితులు', 'బిజెపి అంతర్గత పట్టు' వంటి కీలక అంశాలను సరిగ్గా అంచనా వేయలేకపోయిందనిపిస్తోంది. ఏది ఏమైనా, 2029కి ఇంకా చాలా సమయం ఉంది. పైగా తాను తప్పుకుంటానని మోడీ ఇంతవరకూ ప్రకటించలేదు. పార్టీ కూడా ఆయన్ను తప్పించే ఆలోచనలో లేదు. అయినా అప్పటి రాజకీయ పరిస్థితులు, బిజెపి బలాబలాలను బట్టి ఈ సమీకరణాలు ఎటువైపు అయినా మారవచ్చు.

# వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ ఛైర్మన్ కలిసిన కొమర దుర్గారావు

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు.



**మాచర్ల ఇంచార్జ్ : 22 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

గుంటూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయం చైర్మన్ గా నియమితులైన వడ్డే వెంకట గారి ని సన్మానంఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు. అలాగే వడ్డెర కులస్తులు అందరూ కలిసి మర్యాదపూర్వకంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# మేయర్ని కలిసిన తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడు



గుంటూరు,నగర పాలక సంస్థ, డిసెంబర్ 22 (లక్ష్యం న్యూస్)గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీకి నూతనంగా అధ్యక్షులుగా నియమితులైన పిల్లి మాణిక్యాలరావు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయాల మేరకు పని చేయాలయని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) అన్నారు. తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు సోమవారం మేయర్ ను నగర పాలక సంస్థలోని ఆయన ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలవగా, మేయర్ ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అధిక ప్రాదాన్యతనిస్తుందని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు గారికి ముఖ్యమంత్రివర్యులు గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, ఆయన జిల్లాలోని అందరు నాయకులను కలుపుకుంటూ అందరిని సమన్వయం చేసుకుంటూ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయాల మేరకు పని చేయాలన్నారు.సదరు కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, టి.డి.పి నాయకులు నరేంద్ర, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పందెం కోళ్ల ముందు రాజకీయాలు లైట్

ఏలూరు, డిసెంబర్ 22, (లక్ష్యం న్యూస్)

సంక్రాంతి పండుగకు ఇంకా సుమారు 25 రోజుల సమయం మాత్రమే ఉంది. ఈలోపే ఉభయ గోదావరి జిల్లాలు మరోసారి పందెం కోళ్ల హడావుడితో ఊగిపోతున్నాయి. గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఎక్కడ చూసినా బరుల ఏర్పాట్లు, గిరులు గీయడం, వాటాల చర్చలు జోరుగా సాగుతున్నాయి. కోళ్ల కూకలు వినిపించకముందే రాజకీయ నాయకుల అడుగుల శబ్దాలు ఎక్కువయ్యాయి. జిల్లాకు ఇద్దరు చొప్పున కీలక నాయకులు ఆధిపత్యం కోసం ముందుకు వస్తుండటం ఈసారి ప్రత్యేకంగా కనిపిస్తోంది.గతంలో ఇది సాధారణ సంప్రదాయంగా జరిగిపోయేది. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. కారణం , ఈసారి పార్టీలు, రాజకీయ భేదాలు అన్నీ పక్కనపెట్టి అందరూ కలిసిపోయారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే కాదు, ఇతర పార్టీలతో సంబంధం ఉన్నవారు కూడా ఒకే వేదికపై కనిపిస్తున్నారు. కోడి పందేల విషయంలో రాజకీయాలు అడ్డురావద్దనే ఉద్దేశంతో అందరూ కలిసి నిర్ణయాలు తీసుకుంటున్నారు.ఇంతవరకూ ఉభయ గోదావరి జిల్లాలకే పరిమితమైన ఈ సంప్రదాయం ఇప్పుడు కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లా, నెల్లూరు జిల్లా వరకూ విస్తరించింది. అక్కడ కూడా భారీ స్థాయిలో బరులు సిద్ధమవుతున్నాయి. గ్రామాల మధ్య పోటీలు, నాయకుల మధ్య సమన్వయంతో ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్న మాట వినిపిస్తోంది. సంప్రదాయ పండుగలకు రాజకీయ రంగు పులుమకూడదని నేరుగా చెప్పుకుంటూ, అందరూ కలివిడిగా ముందుకు సాగుతున్నారు.చిత్రమైన విషయం ఏంటంటే, ఒక పార్టీకి చెందిన నేతలు మరో పార్టీ నాయకుల నుంచి పెట్టుబడులు తీసుకోవడం బహిరంగ రహస్యంగా మారింది. టీడీపీ నేతలు వైసీపీ నాయకుల దగ్గర నుంచి, వైసీపీ నాయకులు ఇతర పార్టీల వారితో కలిసి వాటాలు పెట్టుకుంటున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఎవరికెవరికీ ఏ బరులు కావాలన్నది కూడా ముందుగానే ఖరారు చేసుకున్నారని తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పశ్చిమ గోదావరి జిల్లాలోని ఓ నియోజకవర్గంలో పెద్ద సమావేశం పెట్టి, జిల్లా మొత్తం మీద బరుల నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారన్న సమాచారం ఉంది.ఇలా అందరూ కలిసిపోవడానికి మరో కారణం కూడా ఉందని చెబుతున్నారు. అనవసర రచ్చలు, పోలీసులకు సమాచారం ఇవ్వడం, మీడియాకు లీకులు, న్యాయపోరాటాలు వంటి సమస్యలు రాకుండా ఉండాలన్నదే అసలు ఉద్దేశం. చిన్న మొత్తాన్ని పెట్టి పెద్ద లాభాలు పొందాలన్న ఆలోచనతో అందరూ ఒకే దారిలో నడవాలని నిర్ణయించుకున్నారట. గుంటూరుకు చెందిన ఓ మాజీ ఎంపీ పశ్చిమంలో బరులను లీజుకు తీసుకున్నారని, నెల్లూరుకు చెందిన ఓ వైసీపీ నాయకుడు గుడివాడ ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి. ఇలా రాజకీయాలకతీతంగా సాగుతున్న ఈ కలయిక, అభివృద్ధి విషయాల్లోనూ కనిపిస్తే బాగుంటుందన్న విమర్శ వినిపిస్తోంది.

# తిరుమల కొండకు మరో మణిహారం

తిరుమల, డిసెంబర్ 22, (లక్ష్యం న్యూస్)

తిరుమల కొండలకు మరో మణిహారం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల కొండలకు మరో మణిహారం చేరనుంది. భారత సాంప్రదాయ వైద్యానికి ప్రాణం పోసే ఔషధ మొక్కల సంరక్షణ లక్ష్యంగా తిరుమలలో టీటీడీ రూ.4.25 కోట్లతో దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అరుదైన, అంతరించిపోతున్న ఔషధ మొక్కలకు నిలయంగా ఉన్న శేషాచలం అడవులకు జీవనాడిగా దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది.ఔషధ మొక్కలను సంరక్షిస్తూ, ప్రజలకు పరిచయం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ లక్ష్యాలకు దివ్య ఔషధ వనం తోడ్పడనుంది. దక్షిణ భారతదేశంలోనే ఈ తరహాలో రూపొందనున్న ఈ ఔషధ వనం భక్తులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.టీటీడీ ఏర్పాటు చేయనున్న దివ్య ఔషధ వనంలో దేహ చికిత్స వనం, సుగంధ వనం, ప్రసాద వనం, జీవరాశి వనం, పవిత్ర వనం, పూజా ద్రవ్య వనం, కల్పవృక్ష ధామం, ఔషధ కుండ్, ములికా వనం, ఋతు వనం, విశిష్ట వృక్ష వనం, ఔషధ మొక్కలు వంటి 13 రకాల ప్రత్యేక థీమ్ ఆధారిత విభాగాలు ఏర్పాటు చేయనున్నారు.తిరుమలలోని జీఎన్సీ టోల్ గేట్ కు సమీపంలో దిగువ, ఎగువ ఘాట్ రోడ్లకు మధ్యలో ఉన్న 3.90 ఎకరాల స్థలంలో ఈ దివ్య ఔషధ వనం అభివృద్ధి చేసేందుకు టీటీడీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.వచ్చే నెలలో పనులు ప్రారంభించి మొక్కలను పెంచి, భక్తుల సందర్శనకు వీలుగా పార్కింగ్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తిస్థాయిలో ఔషధ వనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. రూ.4.25 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు టీటీడీ ఆమోదం తెలిపింది